# అగ్రనేత

తెలుగు దిన పత్రిక

TELTEL/2015/66279

రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :66 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: గురువారం 02-05-2024 | పేజీలు:4 వెల: 2.00


## అనంతనాగ్ లోక్ సభ పోలింగ్ వాయిదా

జమ్మూకశ్మీర్ లో ఒక వైపు వర్షాలు, మరో వైపు హిమపాతం%ొ% దీంతో ఆక్కడ జనజీవనం అస్తవ్యస్థంగా మారింది.. చాలా ప్రాంతాలకు రవాణా సౌకర్యాలు సైతం బంద్ అయ్యాయి. ఈ నేపథ్యంలో అనంత్‌నాగ్- రాజౌరీ లోక్‌సభ స్థానంలో ఎలక్షన్స్ ను మే 25వ తేదీకి వాయిదా వేయాలని ఎన్నికల కమిషన్ (ఈసీ) నిర్ణయించింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్నికల తేదీ మినహా షెడ్యూల్‌లో ఎలాంటి మార్పులు చేయలేదని ఈసీ వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, తొలుత ఈసీ ప్రకటించిన తేదీ ప్రకారమైతే మే 7న అక్కడ ఎలక్షన్స్ జరగాల్సి ఉంది. మాజీ సీఎం, పీడీపీ అధ్యక్షురాలు మెహబూబా ముఫ్తీ సహా 20 మంది ఎన్నికల బరిలో ఉన్నారు. కాగా, ఈసీ నిర్ణయాన్ని పీడీపీ పార్టీ తప్పుబట్టింది. అయితే, ప్రజా ప్రాతినిథ్య చట్టం-1951లో సెక్షన్-56 కింద పోలింగ్ తేదీని మే 7వ తేదీ నుంచి 25కు మార్చినట్టు ఎన్నికల కమిషన్ చెప్పుకొచ్చింది.

## నాకు ఐదుగురు సంతానం : మోదీ వ్యాఖ్యలకు ఖర్గే కౌంటర్



న్యూఢిల్లీ,లోక్‌సభ ఎన్నికల్లో (లోక్‌సభ ఎన్నికలు 2024) ఇండియా కూటమి మెజారిటీ దిశగా దూసుకెళ్తోందని పసిగట్టిన ప్రధాని నరేంద్ర మోదీ నిరుత్సాహానికి కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే (మల్లికార్జున్ ఖర్గే) భావిస్తున్నారు. అందుకే మంగళసూత్రం, ముస్లింలు (ముస్లింలు) అంటూ ఏవేవో మాట్లాడేందుకు. ఛత్తీస్‌గఢ్‌లోని జాంజ్‌గిర్-చంపా జిల్లాలో జరిగిన ఎన్నికల ర్యాలీలో ఆయన మాట్లాడారు. 'మేం మెజారిటీ దిశగా అడుగులు వేస్తున్నాం. అందుకే మోదీ మంగళసూత్రం, ముస్లింల గురించి మాట్లాడుతున్నారు. ప్రజల సంపదను దొంగిలించి ఎక్కువ మంది పిల్లలు ఉన్నారని చెప్పారు. పేదలకు ఎప్పుడూ ఎక్కువ మందే పిల్లలు ఉంటారు. పేదల వద్ద సంపద లేదు కాబట్టే అధిక సంతానం కలిగి ఉంటారు. కానీ మీరు (ప్రధానమంత్రి మోదీని ఉద్దేశించి) ముస్లింల గురించి ఎందుకు మాట్లాడుతున్నారు..? ముస్లింలకు మాత్రమే ఎక్కువ మంది సంతానం ఉంటారా..? ముస్లింలు కూడా ఈ దేశానికి చెందినవారే. నాకూ ఐదుగురు సంతానం. నా తండ్రికి నేను ఒక్కడినే. గతంలో జరిగిన అగ్నిప్రమాదంలో అమ్మ, చెల్లి, మరో బంధువు చనిపోయారు. మోదీ ప్రకటనలతో తప్పుదారి పట్టొద్దు. అందరినీ కలుపుకుని వెళితేనే దేశాన్ని అభివృద్ధి చేయగలం' అని ఖర్గే అన్నారు.

## రేవంత్ రెడ్డి సంచలన ట్వీట్...



హైదరాబాద్,మే1: పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ , బీజేపీ పార్టీలు ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకుంటున్నాయి. కాంగ్రెస్ ప్రస్తుత పాలనపై బీజేపీ విమర్శలు పేలుతుండగా.. కేంద్రంలో బీజేపీ పాలనపై కాంగ్రెస్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పిస్తోంది. ఈ క్రమంలో ట్విట్టర్ వేదికగా బీజేపీని ఉద్దేశిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన ఓ ట్వీట్ వైరల్‌గా మారింది. తెలంగాణకు బీజేపీ ఏం ఇచ్చింది 'గాడిద గుడ్డు' తప్ప అంటూ సీఎం వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తెలంగాణ అభివృద్ధికి అడ్డుపడింది బీజేపీనే అంటూ రేవంత్ విరుచుకుపడ్డారు. 'గాడిద గుడ్డు' అంటూ ముఖ్యమంత్రి రేవంత్ చేసిన ట్వీట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది..ఇటీవల కాంగ్రెస్ గాడిదగుడ్డు అంటూ ప్రచారాన్ని హోరెత్తిస్తోంది. ఈ క్రమంలో రేవంత్ ట్వీట్ ఇలా సాగింది.తెలంగాణ అడిగింది?...పాలమూరు - రంగారెడ్డికి జాతీయ హోదా. కానీ బీజేపీ ఇచ్చింది...'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది.. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ...బీజేపీ ఇచ్చింది..'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ..బీజేపీ ఇచ్చింది'గాడిద గుడ్డు'. తెలంగాణ అడిగింది..కృష్ణా, గోదావరిలో వాటాల పంపకం.. బీజేపీ ఇచ్చింది.. 'గాడిద గుడ్డు'.తెలంగాణ అడిగింది...మేడారం జాతరకు జాతీయహోదా, కానీ బీజేపీ ఇచ్చింది ..'గాడిద గుడ్డు'తెలంగాణ అభివృద్ధికి బీజేపీనే అడ్డు, పదేండ్ల మోడీ పాలనలో తెలంగాణకు ఇచ్చింది పెద్ద 'గాడిద గుడ్డు' అంటూ రేవంత్ ట్వీట్ చేశారు.

### అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములు: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాదాద్ : అభివృద్ధిలో శ్రామికులే అసలైన భాగస్వాములని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తెలంగాణ పునర్నిర్మాణానికి అలుపెరగకుండా శ్రమిస్తున్న కార్మికులందరికీ 'మే డే' సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ప్రజా పాలనలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ స్ఫూర్తి అన్ని రంగాలకు విస్తరిస్తోందని, కార్మికులకు సముచిత గౌరవం లభిస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు.శ్రామికులే అభివృద్ధిలో అసలైన భాగస్వాములని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే నూతన పారిశ్రామిక విధానం వారి అభ్యున్నతికి తప్పకుండా దోహదపడుతుందని చెప్పారు. కార్మికుల శ్రేయస్సు, సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యమిస్తున్నట్లు రేవంత్‌రెడ్డి తెలిపారు.

## సికింద్రాబాద్‌లో బంపర్ మెజార్టీ..కాంగ్రెస్ గ్యారెంటీలే గెలిపిస్తాయి

హైదరాబాద్,మే1: సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం నుంచి రెండు లక్షల ఓట్ల మెజారిటీతో విజయం సాధిస్తానని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దానం నాగేందర్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై నమ్మకంతో సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టారని, ఆయన నమ్మకాన్ని వమ్ము చేయకుండా సికింద్రాబాద్‌లో గెలిచి కాంగ్రెస్ జెండా ఎగురవేస్తానన్నారు. మాజీ ఎంపీ అంజన్‌కుమార్ యాదవ్ చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు తన గెలుపునకు దోహదపడతాయని అన్నారు. దానం బుధవారం ముషీరాబాద్ నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ముందుగా బాకారం బొమ్మలగుడిలో పూజలు చేసి జీపుయాత్ర చేస్తూ పలు బస్తీల్లో ఓటర్లను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. రిసాలగడ్డ కార్నర్ మీటింగ్‌లో ఆయన మాట్లాడుతూ.. మాట్లాడుతూ.. బీజేపీ, బీఆర్‌ఎస్‌ల మోసపూరిత మాటలను నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అన్ని వర్గాల ప్రజల ప్రయోజనాలు, హక్కుల కోసం పాటుపడే కాంగ్రెస్ పార్టీకి మద్దతు ఇవ్వాలని కోరారు. ముషీరాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధిక ఓట్లు దానంకు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ప్రచారంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అరవింద్‌కుమార్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు ఆర్. కల్పనా యాదవ్, వాజిద్ హుస్సేన్, రాంనగర్ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ జుహేర్ హుస్సేన్, నియోజకవర్గ ఎన్నికల ఇన్‌చార్జిలు కె. గౌరీశంకర్, పొన్నాడ సుబ్రహ్మణ్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే బుధవారం సతన్‌నగర్ డివిజన్‌లో ఆయన ప్రచారం నిర్వహించారు. సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ విజయం ఖాయమని, రాష్ట్రంలో అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలపై ప్రజలు సంతోషంగా ఉన్నారని సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి దానం నాగేందర్ అన్నారు. హస్తం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. మతతత్వ బీజేపీ, అవినీతి బీఆర్‌ఎస్ పాలనలో ప్రజలు అవస్థలు పడ్డారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని సూచించారు. 10 ఏళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ హయాంలో పెట్రోల్, డీజిల్, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగాయని, నిరుద్యోగం గతంలో ఎప్పుడూ లేనంతగా పెరిగిందన్నారు. రైతుల ఆదాయం డబుల్ చేస్తానన్న బీజేపీ రైతు చట్టాలు తీసుకువచ్చి వారిని మోసం చేసిందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సనత్‌నగర్ ఇన్‌చార్జి డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నరేష్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.బీఆర్‌ఎస్‌లో ఉండగా కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు కూడా ఇప్పించుకోలేకపోయాననిదానం నాగేందర్ అన్నారు. ఫిలింనగర్ 18 బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావు ఆధ్వర్యంలో పలు బస్తీలకు చెందిన బీఆర్‌ఎస్ నాయకులు సుధాకర్‌రెడ్డి, దీపా, గోపాల్‌నాయక్‌తో పాటు సుమారు మూడు వందల మంది దానం సమక్షంలో బుధవారం కాంగ్రెస్ లో చేరారు. వారందరికి కండువాలు కప్పి పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా దానం నాగేందర్ మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్‌లో ఉండగా స్వేచ్ఛ కోల్పోయినట్టు చెప్పారు. ఏడున్నర సంవత్సరాల వ్యవధిలో కేసీఆర్‌ను కలిసింది ఐదుసార్లు మాత్రమేనని, కేటీఆర్‌ను కలిసింది కూడా తక్కువేనని తెలిపారు. కార్యకర్తలకు పార్టీ పదవులు కూడా ఇప్పించలేని పరిస్థితులు ఎదుర్కొన్నట్టు వివరించారు. కాంగ్రెస్?లో చేరిన తర్వాత స్వేచ్ఛ లభించిందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చారని, కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేసేందుకే తాను పార్టీలో చేరినట్టు చెప్పారు. ఢిల్లీలో సోనియాగాంధీ కార్యాలయం నుంచి ఆదేశాలు అందడంతో ఎంపీగా పోటీ చేస్తున్నట్టు తెలిపారు. కష్టపడే వారికి గుర్తింపు ఇచ్చేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. బస్తీల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మామిడి నర్సింగరావుకు కార్పొరేషన్ లేదా ఎమ్మెల్సీ పదవి ఇప్పించనున్నట్టు ప్రకటించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో ఎక్కడకు వెళ్లినా తనకు ఆదరణ లభిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధిస్తానని దానం ధీమా వ్యక్తం చేశారు.



## వాకింగ్ ట్రాక్ లు, ఇండోర్ ప్లేగ్రౌండ్స్ కోసం కృషి చేస్తా..



మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నీలం మధు బుధవారం బీహెచ్‌ఈఎల్ గ్రౌండ్ లో వాకింగ్ చేశారు. పటాన్ చెరు నియోజకవర్గం బీహెచ్‌ఈఎల్ గ్రౌండ్ కు ఉదయం విచ్చేసిన నీలం మధు వాకర్లు, ఎంప్లాయిస్, రిటైర్డ్ ఎంప్లాయిస్, సీనియర్ సిటిజన్లు, యువతను కలిశారు. వారితో కలిసి వాకింగ్ చేశారు. క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం వారితో ముచ్చటించారు. ముఖ్యంగా బీహెచ్‌ఈఎల్ గ్రౌండ్ తోపాటు స్థానికంగా నెలకొన్న సమస్యలను నీలం మధుకు వివరించారు. ప్రతి ఒక్కరికి మే డే శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీగా తనను గెలిపించాలని అభ్యర్థించారు.

### పరిశ్రమలతో..ఉపాధి కల్పించిన కాంగ్రెస్ : నీలం మధు

మెదక్ గడ్డ నుంచి ఎంపీగా పోటీచేసి ప్రధాని అయినటువంటి స్వర్గీయ ఇందిరా గాంధీ పరిశ్రమలను తీసుకొచ్చి ఉపాధి కల్పించిందని నీలం మధు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో బీహెచ్‌ఈఎల్ ను నెలకొల్పడం ద్వారా వేలాది మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు దక్కాయని తెలిపారు. అలాగే బీడీఎల్, ఈక్రిసాట్ వంటి గవర్నమెంట్ సెక్టార్లన్నీ మెదక్ జిల్లాలో నెలకొల్పడం జరిగిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతోందన్నారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడం ఖాయమని, రాహుల్ గాంధీ నేతృత్వంలో పాంచ్ గ్యారెంటీలను అమలు చేసి తీరుతామన్నారు. యువత ఆలోచించి కాంగ్రెస్ పార్టీకి ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. తాను ఎంపీగా గెలిచాక ఎంపీ, సిఎస్ఆర్ ఫండ్స్ తో వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధి, ఇండోర్ స్టేడియంలో ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు కొల్లూరు నరసింహారెడ్డి, కొల్లాపూర్ మున్సిపల్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,113 డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్, మైనార్టీ నాయకులు అన్వర్ పటేల్, అరుణ్ గౌడ్, శేఖర్, మెట్టు కృష్ణ, తూర్పు శ్రీను, బిహెచ్‌ఈఎల్ ఐఎన్టీయూసీ కార్మికులు నాయకులు పాల్గొన్నారు.

### సదాశివపేట పట్టణంలో ఎంపీ అభ్యర్థి నీలం మధు ప్రచారం..

మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ఎన్నికల ప్రచారంలో జన ప్రభంజనం కొనసాగింది. సదాశివపేట పట్టణంలో మంగళవారం సాయంత్రం చేపట్టిన రోడ్ షోకు జనం భారీగా తరలివచ్చారు. మద్దికుంట చౌరస్తా నుంచి సదాశివపేట పట్టణానికి చేరుకున్న రోడ్ షో అంబేద్కర్ సెంటర్ నుంచి గాంధీ చౌరస్తా వరకు కొనసాగింది. సంగారెడ్డి డీసీసీ అధ్యక్షులు నిర్మల జగ్గారెడ్డి, సీనియర్ నేత పులిమామిడి రాజుతో కలిసి ఎంపీ అభ్యర్థి చేస్తూ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాంధీ చౌరస్తా కార్నర్ మీటింగ్ లో ఎంపీ అభ్యర్థి నీలం మధు మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలలో ఆలోచించి ఓటెయ్యాలని మెదక్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నీలం మధు విజ్ఞప్తి చేశారు. ఇది వరకే ఆనేక హామీలు ఇచ్చిన బిజెపి, బీఆర్‌ఎస్‌పార్టీలు ప్రజలను మోసం చేశాయని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే కట్టుబడి ఉంటుందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాలకు సమన్యాయం చూపుతూ వస్తోందన్నారు. ముఖ్యంగా పేదలకు ఇండ్లు, భూములు ఇచ్చి అన్ని రకాలుగా ఆదుకుందని గుర్తు చేశారు. సదాశివ మున్సిపాలిటీ లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. తనను ఎంపీ అభ్యర్థిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సత్తన్న, చోటు బాయ్, ఉస్మాన్, వాసీం, రామ్ రెడ్డి, చిన్న, కృష్ణ, సుభాష్ , ఖాసిం తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలకు డబ్బులు ఏవీ



హైదరాబాద్,మే1: రాష్ట్ర ప్రభుత్వం వద్ద అప్పులే తప్ప.. సంక్షేమ పథకాల కోసం నిధులు లేవని, లంకెబిందెలు ఉన్నాయని వస్తే.. ఖాళీ ఖజానా కనిపిస్తోందని రేవంత్‌రెడ్డి ఎన్నో మీటింగుల్లో గోడు వెళ్లబోసుకున్నది నిజం కాదా అని బీజేపీ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి ఈటల రాజేందర్ గుర్తు చేశారు. రైతులకు రుణమాఫీ చేస్తామని హామీలు గుప్పించి వారి ఓట్లను దండుకున్న కాంగ్రెస్ పార్టీ.. అధికారంలోకి వచ్చాక ఆ విషయాన్ని మరిచిపోయిందని ఆరోపించారు. మద్యం నుంచి వచ్చే ఆదాయం తప్పా రాష్ట్ర ప్రభుత్వానికి మరో ఆదాయం మార్గం లేదన్నారు. దీనిని బట్టి రాష్ట్ర ప్రభుత్వం ఏ రకమైన హామీలను నెరవేర్చలేదని అర్థమవుతోందన్నారు. బుధవారం బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో హస్మత్‌పేట్‌లోని బీజేపీ జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన రైతు సంఘాల నాయకులు, కమిటీ సభ్యుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడుతూ.. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఉన్న సమస్యలు తనకు తెలుసని, తనను ఎంపీగా గెలిపిస్తే సమస్యలను నేరుగా మోదీకి విశదీకరించే చనువు తనకు ఉందన్నారు. దేశ ప్రజల విశ్వాసం, సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడే బీజేపీకి మరోసారి అధికారం అందించేలా ప్రజలు సహకరించాలని ఈటల రాజేందర్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కూకట్‌పల్లి నియోజకవర్గంలోని కేపీహెచ్‌బీ కాలనీలో నిర్వహించిన రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. అనంతరం కేపీహెచ్‌బీ టెంపుల్ బస్టాప్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఈటల మాట్లాడారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను నమ్మించి అధికారంలోకి వచ్చారని, గడిచిన నాలుగు నెలల్లో ఉచిత బస్సు ప్రయాణం మినహా మిగతా ఏ హామీనీ నెరవేర్చలేకపోయారన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు 2,500, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం, విద్యార్థినులకు స్కూటీలు, వృద్ధులకు రూ.4 వేలు, దివ్యాంగులకు రూ.6 వేల పింఛను ఇవ్వలేకపోయారని ఈటల పేర్కొన్నారు. ప్రధాని మోదీ ఆధ్వర్యంలోని బీజేపీ పాలనలో అభివృద్ధి, సంక్షేమంతో దేశానికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చారన్నారు. అంతకు ముందు ఎల్బీ నగర్‌లో కార్యక్రమాలు పూర్తి చేసుకుని మెట్రోరైల్లో కేపీహెచ్‌బీ వరకూ ప్రయాణించారు. కార్యక్రమంలో నియోజకవ్గ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, కన్వీనర్ శ్రీకర్‌రావు, కార్పొరేటర్ మహేందర్, నాయకులు యంజాల పద్మయ్య, వడ్డేపల్లి రాజేశ్వర రావు, ప్రితంరెడ్డి, సందీప్ మిశ్రా, సురేందర్‌రెడ్డి,

### నవ సందేహాలకు సమాధానం ఇవ్వండి

అమరావతి, సీఎం జగన్‌కు ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బహిరంగ లేఖ రాశారు. నవ సందేహాలకు సమాధానం చెప్పాలని కోరారు. ఎస్సీ, ఎస్టీ ఉపప్రణాళిక నిధుల దారి మళ్లింపు వాస్తవం కాదా? సాగు భూమినిచ్చే కార్యక్రమాన్ని ఎందుకు నిలిపివేశారు? 28 పథకాలను అర్ధంతరంగా ఎందుకు ఆపేశారు?ఎస్సీ, ఎస్టీలకు పునరావాస కార్యక్రమం ఎందుకు నిలిచిపోయింది? విదేశీ విద్య పథకానికి అంబేద్కర్ పేరు ఎందుకు తీసేశారు? ఎస్సీ, ఎస్టీ సిట్టింగ్ ఎమ్మెల్యేలకు ఈసారి ఎందుకు సీట్లు నిరాకరించారు?

## మోడీ ఎఫెక్ట్... ఆ రెండు పార్టీలకు భారీ దెబ్బ ?



అమరావతి,దేశంలో రాజకీయం మారుతోంది. మొదటి విడత పోలింగ్ ముగిసిన వెంటనే బీజేపీ ఎన్నికల ప్రచారం కొత్త రూటు తీసుకుంది. అప్పటిదాకా ఏమనుకున్నారో లేక ధీమాగా ఉన్నారో తెలియదు కానీ తొలి ఓటు ఈవీఎంలలో నిక్షిప్తం కాగానే బీజేపీ టోనూ వ్యూహాలు మొత్తం మారిపోయాయి.దేశంలో మైనారిటీలు ముస్లిమ్స్ అంటూ ఏకంగా ప్రధాని స్థాయిలో ఉన్న మోడీ తో పాటు బీజేపీ అగ్ర నేతలు అందరూ కూడా ముస్లిం మైనారిటీల రిజర్వేషన్ల రద్దు అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఏమీ మిగలదు అన్నారు. ఒక విధంగా మెజారిటీ మైనారిటీ అంటూ కొత్త చర్చకు తెర తీశారు.ఈ రకమైన ప్రచారంతో హిందూత్వను బీజేపీ గట్టిగా నమ్ముకున్నట్లుగా తెలుస్తోంది. ఇక ఎన్నికల ప్రచారంలో కూడా మోడీ అమిత్ షాలు ముస్లిం రిజర్వేషన్లు అమలు చేయమని చెబుతున్నారు ఉమ్మడి పౌర స్మృతి మీద మాట్లాడుతున్నారు. ఇవన్నీ కూడా ఏపీలో తీవ్ర రాజకీయ ప్రభావం చూపించబోతున్నాయని అంటున్నారు.అదెలా అంటే బీజేపీ కేంద్రంలో అధికారంలోకి మళ్ళీ రాకూడదని ముస్లిం సామాజిక వర్గం కోరుకుంటోంది అని అంటున్నారు. దాంతో ఏపీలో బీజేపీ సొంతంగా ఆరు సీట్లకు కూటమి సహకారంతో పోటీ చేయబోతోంది. ఆ ఆరింటిలో డైరెక్ట్ గానే బీజేపీకి యాంటీగా ముస్లింలు ఓటు వేస్తారు అని ప్రచారం సాగుతోంది.ఇక మిగిలిన చోట్ల టీడీపీ జనసేన పోటీలో ఉన్నాయి. మరి వాటి విషయంలో కూడా ముస్లింలు ఏ స్టాండ్ తీసుకుంటాయంటే యాంటీగానే అని అంటున్నారు. అయితే ఇక్కడ చూస్తే కనుక ఏపీలో ఎవరు గెలిచినా అంటే వైసీపీ టీడీపీ జనసేనలలో ఎంపీలు అయితే కచ్చితంగా బీజేపీకి మద్దతు ఇస్తారు అని అంటున్నారు దాంతో బలమైన అభ్యర్థులను నిలిపిన చోట్ల కాంగ్రెస్ కి ఏపీలో ముస్లిం మైనారిటీలు మద్దతుగా నిలవబోతున్నారు అని అంటున్నారు. కడపలో చూసుకుంటే బలమైన అభ్యర్థిగా కడప ఎంపీ సీటుకు వైఎస్ షర్మిల ఉన్నారు.ఆమెకు ముస్లిం మైనారిటీ ఓట్లు ఎక్కువగా టర్న్ అయ్యే చాన్స్ ఉందని అంటున్నారు. దీని మీద ప్రచారం కూడా అలాగే సాగుతోంది.ఎమ్మెల్యేల దాకా చూస్తేనే ఏపీలో టీడీపీ వైసీపీల మధ్య పోటీ ఉన్నా ఎంపీ సీట్లు వచ్చేసరికి మాత్రం బలమైన ఎంపీ అభ్యర్థులు కాంగ్రెస్ కి ఉన్న చోట అంటే కాకినాడలో కేంద్ర మాజీ మంత్రి పల్లం రాజు, గుంటూరు లో జేడీ శీలం, తిరుపతిలో చింతా మోహన్, కడపలో వైఎస్ షర్మిల ఇలా ఉన్న చోట మాత్రం డైరెక్ట్ గా కాంగ్రెస్ కే ముస్లిమ్స్ ఓట్లు వేస్తారు అని ప్రచారం సాగుతోంది.అదే కనుక నిజమైతే మాత్రం టీడీపీ వైసీపీలకే పెద్ద దెబ్బ పడుతుంది అని అంటున్నారుబీ మరీ ముఖ్యంగా వైసీపీకే ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని అంటున్నారు. ఏపీలో గత రెండు ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ ఓట్లు వైసీపీకే ఎక్కువగా పడ్డాయన్నది తెలిసిందే. ఇపుడు ఆ ఓట్లలో చీలిక వస్తే వైసీపీకే దెబ్బ పడుతుంది అని అంటున్నారు.మొత్తం మీద చూసుకుంటే మాత్రం దేశంలో కాంగ్రెస్ ని బీజేపీ ఎంతగా కార్నర్ చేస్తే దాని ప్రభావం ఏపీలో అంతలా వైసీపీ టీడీపీల మీదనే పడుతోందని అంటున్నారు. ఇది కేవలం ముస్లిం మైనారిటీలకు మాత్రమే పరిమితం అవుతుందా లేక ఎస్సీ ఎస్టీ సహా ఇతర సామాజిక వర్గాల మీద కూడా పడుతుందా అన్నది చూడాల్సి ఉంది.

## సంపాదకీయం

గురువారం 02-05-2024

# ప్రచారంలో.. అందరూ జాదూగాళ్లే !

సిద్ధాంతాలు పక్కకు పోయాయి. సమస్యల ప్రస్తావన లేదు. ఎదుటివారిని బురిడీ కొట్టించడం..బురదజల్లడం, ఓట్లను లాగడం వంటి విద్యల్లో రాజకీయ నేతలు ఆరితేరారు. రాజకీయం లాభసాటి వ్యాపారంగా మారడంతో అబద్దాలు ప్రచారం చేయడం.. ఫేక్ వీడియోలు విడుదల చేయడం ఎన్నికల్లో సర్వసాధారణం అయ్యింది. ఓ మూడు నెలలు కష్టపడితే ఐదేళ్లు అధికారం వెలగబెట్టవచ్చు. ప్రజలను నిత్యం మోసం చేస్తూ ఉండవచ్చు. అందినకాడికి దోచుకోవచ్చు. ఇందుకు ఎవరూ అతీతులు కారు. అంతా ఒకే తాను ముక్కలు. ఇందులో ఒకరికి ఒకరు పోటీ పడుతున్న తీరు భారత ప్రజాస్వామ్యంలో వేళ్లూనుకుపోయింది. ప్రజలు పేదలుగా ఉండిపోవాలి. అడుక్కునే స్థితి నుంచి దాటి రావద్దు. ఉచిత బియ్యం, పెన్షన్లు, ఇళ్ల పందేరం, డబ్బుల పందేరం వంటివి చూపి ఓట్లు కొల్లగొట్టడం అలవాటు చేసుకున్నారు. దేశంలో కీలకమైన సమస్యలను పరిష్కరించే సత్తా నేతల్లో కానరావడం లేదు. సాగు,తాగునీటి సమస్యలను పరిష్కరించే ఉపాయాలు నేతల్లో లేవు. వ్యవసాయాన్ని ఎలా ముందుకు తీసుకుని వెళ్లవచ్చో..అన్న లోచనలు అస్సలు లేవు. పన్నులు పెంచడం, పందేరం చేయడంలో నేతలు పోటీ పడుతున్నారు. దీనికోసం మనమంతా ఓట్లు వేస్తున్నామని గుర్తించడం లేదు. ఎన్నికలలో ప్రజలను నమ్మించేందుకు అన్ని పార్టీలు కూడా మితిమీరిన వాగ్దానాలు చేయటం చూస్తున్నాం. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు. పరస్పర ఆరోపణలు చేసుకోవటం హద్దులు దాటింది. కొత్తగా వీడియోలు మార్ఫింగ్ చేయడం..చెప్పని డైలాగులు చొప్పించడం వంటివి కూడా చేస్తూ ఎదుటి వారిని ప్రజల్లో బద్నాం చేయడంలో నిష్ణాతులు అవుతున్నారు. ఈసారి చూస్తున్నంతగా అబద్దాలు, పరస్పర దూషణలు గతంలో ఎన్నడూ లేవు. తిట్టుకోవడంలో ఒకరిని మించి ఒకరు పోటీ పడుతున్నారు. సభ్య సమాజం ఒకటి ఉందన్న విషయం మరిచిపోయారు. సోషల్ మీడియా ముఖ్యంగా టీవీలు, యూట్యూబుల్లో ఈ పైత్యం పెరిగింది. రాజకీయ పార్టీల మధ్య పోటీ అన్నది పోయి..వ్యక్తుల మధ్య దూషణల పోటీలాగా ఎన్నికల ప్రచారం సాగుతోంది. మేనిఫెస్టోలను ప్రకటించినపుడు అలవిగాని హామీలు అన్నీ ఇందులో చోటు చేసుకుంటున్నాయి. కలిపి నోట్లో ముద్ద పెట్టడమే తరువాయి అన్నచందంగా హామీల జాబితా తయారవుతోంది. ఇక విషయం ఏదైనా ప్రజల వద్దకు వెళ్లి విషప్రచారాలు చేసుకోవడంలో నైపుణ్యాలు ప్రదర్శిస్తున్నారు. అబద్దాలు, ఆరోపణలు, వివరకు ఎన్నడూ లేని విధంగా వ్యక్తిగత దూషణలు పెరుగుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థ ఎంతగా పతనం అయ్యిందో తాజా ఎన్నికల ప్రచారం చూస్తే తెలుస్తుంది. తమ పాలనా కాలంలో చేసిన మంచిపట్ల ప్రజలకు విశ్వాసం కల్పించలేక పోతున్నారు. అందుకు కారణం.. సమస్యలను పరిష్కరించే సత్తా ప్రదర్శించలేక పోవడమే. అయినప్పటికీ అధికారం కోసం నానా గడ్డీ కరుస్తున్నారు. ప్రజలను మరోమారు వంచించాలంటే అబద్దాలే అవసరం అని గుర్తిస్తున్నారు. అబద్దాలతో, ప్రత్యర్థులపైన ఆరోపణలతో ఏదో ఒక విధంగా మెప్పించే ప్రయత్నాలు ముమ్మరంగా సాగుతున్నాయి. తమ వైఫల్యాలను, బలహీనతలను ప్రజల దృష్టిలో మరుగునపడేట్లు చేయడం కోసం ఎదుటి పక్షంపై ఎంతకైనా తెగిస్తున్నారు. బురదజల్లుతున్నారు. ఇలా ప్రజల దృష్టిని పక్క దారి పట్టించేందుకు అవసరమైన టక్కుటమార, గజకర్ణ,గోకర్ణ విద్యలన్నీ ప్రదర్శిస్తున్నారు. అబద్దాలు, ఆరోపణలు, దూషణలతో హంగామా సృష్టించడంలో రాటుదేలారు. ఇలాంటి ప్రచారాలతో వ్యక్తులు స్థాయి, సంస్కృతి, సంస్కారం, నాగరికత, ప్రజాస్వామిక విలువలు పతనమవుతుండటం చూస్తున్నాం. అధికారం ద్వారా సంపదను పోగుచేసుకోవడం లక్ష్యంగా రాజకీయం సాగడం వల్ల అధికారం కోసం ఇలా నానాగడ్డీ కరుస్తున్నారు. మనకు స్వాతంత్ర్యం లభించినప్పటి నుంచి పాలించిన పార్టీలు గాని, తర్వాత ఉనికిలోకి వచ్చిన ప్రాంతీయ పార్టీలు, కులపార్టీలు, వేర్వేరు సిద్ధాంతాల పార్టీల గాని క్రమంగా తమ పరిపాలనలో విఫలమవుతూ వచ్చాయి. సిద్ధాంతాలకు దూరమవుతూ వచ్చాయి. ఆర్థిక సంస్కరణలు వ్యక్తులు, నాయకులు, పార్టీలు సంస్థల ప్రాపంచిక దృక్పథాన్ని గణనీయంగా ప్రభావితం చేయసాగింది. అధికారంలో ఉంటే సుఖాలు అనుభవించవచ్చు. అప్పనంగా సంపాదించవచ్చు. అన్న ఏకైక లక్ష్యం కోసం రాజకీయ పార్టీలు ప్రజలను సమిధలుగా చేస్తున్న తీరు ప్రతి ఎన్నికల్లోనూ చూస్తున్నాం. ప్రజలు మంచి అనుకున్న వారిని నమ్మి గద్దెనెక్కించినా వారు కూడా అలాగే తయారవుతున్నారు. తెలంగాణలో ఉద్యమం చ ఏసిన పార్టీనే గద్దెనెక్కిస్తే ఎంతగా భ్రష్టుపట్టించిందో చూశాం. ఏపిలో అయితే బటన్ నొక్కుడే అభివృద్ధి అని కొత్త తరహా రాజకీయం నెరిపారు. ఇలా ఎవరిని నమ్మాలి. కేంద్రంలో మోడీని నమ్మితే ఆదానీ, అంబానీలు రాజ్యమేలుతున్నారు. ప్రజల నడ్డి విరిచేలా పన్నులు వేస్తూ..బతకడం అన్నది భారంగా చేశారు. అంతకు ముందు పదేళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి ఊడలు విశ్వవ్యాప్తం అయ్యాయి. అయినా ఇవే పార్టీలు మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నాయి.దశాబ్దాలు గడిచిన తర్వాత కూడా నేటికీ ఇదే దుస్థితి కొనసాగుతున్నది. చివరకు వామపక్షాల ఏలుబడిలో వరుసగా 34 సంవత్సరాలు బెంగాల్ ఎలా తయారయ్యిందో చూశాం. అందరూ రాజకీయాధికార సాధన, ధన సంపాదన లనే ఏకైక ధ్యేయంగా మార్చి, అబద్దాలు, ఆరోపణలు దూషణలు చేసుకోవటం కారణంగానే భారత ప్రజాస్వామ్యంలో ప్రజలు ప్రతి ఎన్నికల్లో ఓడిపోతున్నారు. ఈ సువిశాల దేశంలోని అన్ని ప్రాంతాలను, అన్ని వర్గాల ప్రజలను రాజకీయ పార్టీలు బలిపశువులను చేస్తున్నారు. ఎన్నికల ప్రచారాలు శృతిమించటం, గతంలో ఎన్నడూలేని స్థాయిలో ఆరోపణలు, దూషణలు , డబ్బులు వెదజల్లడం వంటి చర్యల కారణంగా మన వ్యవస్థ దెబ్బతింటూనే ఉంది.

# మోదీ ప్రచారంలో 370 సీట్ల ముచ్చట మాయం!

న్యూఢిల్లీ, 'ఆర్టికల్ 370 రద్దు చేశాం. జమ్ము కశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు ప్రసాదించాం. శతాబ్దాల తర్వాత రాముడికి సొంత గుడి కట్టిచ్చాం. కాబట్టి మాకు 370 సీట్లు ఇవ్వాలి' అంటూ బీజేపీ నేతలు ఈ లోక్‌సభ ఎన్నికల ప్రచారం మొదలు పెట్టారు. 400 సీట్ల సాధిస్తామంటున్న ఆ పార్టీ ఈ ఎన్నికల్లో సొంతంగా 443 స్థానాల్లో పోటీ చేస్తున్నది. మిగిలిన 100 స్థానాల్లో మిత్రపక్షాలతో కలిసి సీట్లు సర్దుబాటు చేసుకున్నది. బీజేపీ 1996లో 471 స్థానాల్లో పోటీ చేసింది. ఆ తర్వాత ఇన్ని సీట్లలో పోటీ చేయడం ఇదే ప్రథమం. అలాగే ఇప్పటివరకు ఎన్నడూ గెలువని స్థానాలపై ఫోకస్ పెట్టిన ఆ పార్టీ ఎన్నికల షెడ్యూల్‌కు ముందు హడావుడి చేసింది. మొదటి, రెండో దశ పోలింగ్ తర్వాత బీజేపీ నేతల స్వరం మారింది. రాజ్యాంగాన్ని మార్చబోమని, రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదంటూ వివరణ ఇస్తున్నారు. ఎన్నికలకు ముందు ప్రచారంలో పెట్టిన అంశాలను రెండు విడతలు పూర్తయ్యాక పక్కనపెట్టడం గమనార్హం. ఇప్పుడు తాజాగా పాకిస్థాన్‌పై ఎయిర్ స్ట్రయిక్స్ అంశాన్ని ప్రస్తావించడం విశేషం.

లక్షద్వీప్, కశ్మీర్‌లో పోటీకి దూరం

ప్రధాని నరేంద్రమోదీ లక్షద్వీప్‌లో పర్యటించి అక్కడ కుర్చీ వేసుకుని కూర్చున్న ఫొటో మాల్దీవులు, భారత్ మధ్య వివాదానికి కారణమైంది. తీరాచూస్తే ఇప్పుడు అక్కడ బీజేపీ పోటీ చేయడం లేదు. ఆ స్థానాన్ని ఎన్సీపీ (అజిత్ పవార్)కు కేటాయించింది. ఇక 370 అధికరణను పార్లమెంటు ద్వారా 2019 ఆగస్టు 5న రద్దు చేసింది. జమ్ముకశ్మీర్‌కు రాజ్యాంగం కల్పించిన స్వయంప్రతిపత్తిని రద్దు చేసింది. రాష్ట్రాన్ని జమ్ముకశ్మీర్, లద్దాఖ్ కేంద్రపాలిత పాలిత ప్రాంతాలుగా విభజించింది. మోదీ ప్రధాని అయ్యాక జమ్ములో ఒక్క రాయి వేయడానికి కూడా ఎవరూ సాహించడం లేదని కేంద్ర హెూం మంత్రి అమిత్ షా చెప్పారు. కేంద్రం అక్కడ ప్రస్తుతం ప్రశాంత వాతావరణం ఉన్నదని అంటున్నది. మరి అక్కడ ఎన్నికలు నిర్వహించడం లేదనే విపక్షాల ప్రశ్నలకు స్పష్టమైన సమాధానం చెప్పడంలేదు. ఆర్టికల్ 370 రద్దు చేశాక కశ్మీర్ ప్రాంతంలో జరుగుతున్న ఎన్నికలకు బీజేపీ దూరంగా ఉన్నది. 370 రద్దు పట్ల కశ్మీర్ లోయలోని ప్రజల్లో వ్యతిరేకత ఉన్నదని, అది లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిఫలిస్తుందని, దాని ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపైనా పడుతుందని బీజేపీకి అర్థమయ్యే ఇక్కడ పోటీకి దూరంగా ఉన్నదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మరోవైపు మణిపూర్‌లో మైతేయిలను ఎస్టీ జాబితాలో చేర్చడంపై ఆగ్రహించిన అక్కడి గిరిజన సంఘాలు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాయి. దీంతో అక్కడ ఇప్పటికీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈశాన్య రాష్ట్రాల్లోని మేఘాలయ, నాగాలాండ్లపై ఆ ప్రభావం ఉంటుందని తెలిసి అక్కడ మిత్రపక్షాలకు కేటాయించి పోటీ నుంచి తప్పుకున్నదనే అభిప్రాయాలు రాజకీయ పరిశీలకుల నుంచి వ్యక్తమవుతున్నాయి.

అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఎదురీదుత!

బీజేపీ అధికారంలో ఉన్న ఛత్తీస్‌గఢ్, గుజరాత్, హరియాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, యూపీ (80 స్థానాలకు గాను 75 చోట్ల) రాష్ట్రాల్లో మొత్తం స్థానాల్లో పోటీ చేస్తున్నది. ఈ రాష్ట్రాలతోపాటు గత ఎన్నికల్లో కర్ణాటక, మహారాష్ట్ర, జార?ండ్, పంజాబ్, ఢిల్లీలో మెజారిటీ స్థానాలను, బెంగాల్, ఒడిశా వంటి రాష్ట్రాల్లో మెరుగైన స్థానాలను బీజేపీ దక్కించుకున్నది. ఈసారి బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లోనే ఎదురీదే పరిస్థితులు నెలకొన్నాయని అంటున్నారు. దీంతో పశ్చిమబెంగాల్, ఒడిశా, తెలంగాణ వంటి రాష్ట్రాలతో పాటు మహారాష్ట్రలోనూ సిట్టింగుల మార్పుతో, కర్ణాటకలో జేడీఎస్‌తో, బీహార్‌లో జేడీయూతో పొత్తుతో మెజారిటీ మార్కును చేరుకోవడానికి యత్నిస్తున్నది. మహారాష్ట్రలో మహావికాస్ అఘాడీని, కర్ణాటకలో కాంగ్రెస్‌ను ఎదుర్కొని ఎక్కువ సీట్లు దక్కించుకోవాలని చూస్తున్నది. అందుకే ప్రధాని యూపీ, మహారాష్ట్ర ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతూ.. రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న కాంగ్రెస్.. ఓబీసీలకు కేటాయించిన 27శాతం రిజర్వేషన్ల కోటాలోకి ముస్లింలను జొప్పించిన కర్ణాటక మోడల్‌ను దేశమంతా విస్తరించాలని చూస్తున్నదని ఆరోపించారు. మహారాష్ట్రలో ఉద్ధవ్‌ఠాక్రే పట్ల ప్రజల్లో ఉన్న సానుభూతితో మహాయుతి (ఎన్డీయే) సీట్లకు



భారీగా గండి పడే అవకాశం ఉన్నదని గ్రహించిన మోదీ.. హిందూత్వవాదం, భావోద్వేగాల ద్వారా ఓటర్లను తమవైపు తిప్పుకోవడానికి చేసిన ప్రయత్నంలో భాగంగానే.. 'నకిలీ శివసేన నేతలు (ఉద్ధవ్‌ను ఉద్దేశించి) ఔరంగజేబును ఆరాధించేవారితో చేతులు కలిపారు' అని ఆరోపించారు. అంతేకాదు మిలింద్ దేవర, అశోక్ చవాన్ వంటి కాంగ్రెస్ నేతలను బీజేపీలో చేర్చుకున్నా నమ్మకం కుదరడం లేదేమో.. అందుకే ముంబై నార్త్ సెంట్రల్ నుంచి 2014, 2019లో రెండు సార్లు భారీ మెజారిటీతో గెలిచిన పూనమ్‌ను తప్పించింది. ముంబై ఉగ్రవాద దాడి (2611) కేసులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా వ్యవహరించిన ఉజ్జ్వల్ నికమ్‌ను బరిలోకి దింపిందనే అభిప్రాయం ఉన్నది. అలాగే గత ఎన్నికల్లో ఢిల్లీలోని ఏడు లోక్‌సభ స్థానాలను క్లీన్ స్వీప్ చేసిన కమలనాథులకు కాంగ్రెస్‌ంఆప్ అలయెన్స్ సవాల్ విసురుతున్నది. అందుకే ఇండియా కూటమిలో సంక్షోభం సృష్టించే ఎత్తుగడలో భాగమే కేజ్రీవాల్ అరెస్ట్ అనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.

ప్రధాని ప్రచారంలో కాంగ్రెస్‌పై నిందలకే ప్రాధాన్యం

రిజర్వేషన్లకు వ్యతిరేకంగా గతంలో ఆర్ఎస్ఎస్ నేతలు అనేకసార్లు కామెంట్స్ చేశారనే విమర్శలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో బీజేపీకి ఇబ్బందిగా మారిన ఈ అంశాన్ని అధిగమించడానికి ప్రధాని, అమిత్ షా ఆపసోపాలు పడుతున్నారు. రిజర్వేషన్ల అంశం అన్ని రాష్ట్రాల్లో ప్రభావం చూపిస్తుందని తెలిసే కాంగ్రెస్ పార్టీపై ఎదురుదాడి చేస్తున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. యూపీలో మొదటి రెండు దశల్లో జరిగిన నష్టం మూడో దశలోనూ జరిగే అవకాశం ఉందని గ్రహించి ఎస్పీ, కాంగ్రెస్ కూటమిపై ఎదురుదాడి చేస్తున్నది. దీనిపై స్పందించిన అఖిలేశ్.. యూపీలో రిజర్వేషన్లు తొలిగించిన బీజేపీ ఇప్పుడు వాటిని ఎవరు తొలిగించినా ఊరుకోబోమని నిస్సిగ్గుగా చెబుతున్నదని, ఈ విషయాన్ని ఓటర్లు నిలదీయాలని పిలుపునిస్తున్నారు. తప్పుడు ప్రకటనలు యూపీ ఓటర్లను మరింత ఆగ్రహానికి గురిచేస్తాయని, మూడో దశలో బీజేపీకి ఒక్క సీటు కూడా రాదని అన్నారు. రాజ్యాంగాన్ని మార్చాలనుకుంటున్న వారిని ప్రజలు మార్చేస్తారని చెప్పారు. తెలంగాణలో ఎక్కువ సీట్లు గెలుచుకోవాలనుకుంటున్న ఆ పార్టీ.. బీజేపీ వస్తే రిజర్వేషన్లను రద్దు చేస్తుందని, అది ఆర్ఎస్ఎస్ అజెండా అని ప్రచారం చేస్తున్నది. ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ రిజర్వేషన్లను వ్యతిరేకిస్తూ మాట్లాడిన వీడియో నెట్టింట వైరల్ అయ్యింది. ఇది తమ ఓటు బ్యాంకు ఎక్కడ దెబ్బతీస్తుందో అని ఆయనతో హైదరాబాద్‌లో మీటింగ్ పెట్టించి.. తాము రిజర్వేషన్లకు వ్యతిరేకం కాదని చెప్పించిందని అంటున్నారు.

ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ప్రచారం

మూడో దశ ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్నకొద్దీ ఆందోళనలో ఉన్న కమలనాథులు ప్రచారశైలిని పూర్తిగా మార్చేశారు. 370 రద్దు గురించి మాట్లాడం లేదు. 370 సీట్ల గురించి ప్రస్తావించడం లేదు. రామ మందిర నిర్మాణం ఊసెత్తడం లేదు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా ప్రచారం చేస్తున్నారు. విపక్ష కూటమికి మూడంకెలూ కష్టమే అంటున్న ప్రధానికి సొంతంగా అధికారానికి అవసరమైన మెజారిటీ రాదని అర్థమైందని, అందుకే ఆయనతో సహా ఆ పార్టీ కీలక నేతలంతా ప్రచారంలో కాంగ్రెస్ పార్టీని నిందించడానికే ప్రాధాన్యం ఇస్తున్నారని అంటున్నారు. ఇంత చేసినా బీజేపీ ఆశిస్తున్న ఫలితాలు వచ్చే అవకాశం ఉందా? లేదా? అనే అంశంపై జోరుగా చర్చలు నడుస్తున్నాయి.

# దిగజారుడు రాజకీయాలకు పరాకాష్ట

న్యూఢిల్లీ,రిజర్వేషన్ల రద్దుపై కాంగ్రెస్ రాజకీయ లబ్ది కోసం దుష్ప్రచారలకు తెగించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా మండిపడ్డారు. దిగజారుడు రాజకీయాలకు ఇది పరాకాష్టగా చెప్పుకొచ్చారు. అమిత్ షా చెప్పినట్లు ఉన్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. తాజాగా అమిత్ షా దీనిపై స్పందిస్తూ.. కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. ఆ పార్టీ అసహనంతోనే ఫేక్ వీడియోలు తయారు చేస్తోందని మండిపడ్డారు. తమ మాటలు వక్రీకరించి దుష్ప్రచారం చేస్తోందని దుయ్యబట్టారు. అయితే మతం ఆధారంగా రిజర్వేషన్లు ఇచ్చేందుకు భాజపా వ్యతిరేకమని మరోసారి స్పష్టం చేశారు. '400 సీట్లు దక్కించుకున్న తర్వాత భాజపా రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటూ కాంగ్రెస్ తప్పుడు ప్రచారం చేస్తోంది. ఆ మాటలన్నీ నిరాధారమైనవి. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లకు మా పార్టీ మద్దతు ఎప్పుడూ ఉంటుందని స్పష్టం చేసారు. నాతోపాటు మా పార్టీకి చెందిన ఇతర నేతల నకిలీ వీడియోలను ప్రచారం చేసే స్థాయికి వారి అసహనం పెరిగిపోయింది. ముఖ్యమంత్రులు, ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, ఇతరులు ఈ ఫేక్ వీడియోను వ్యాప్తి చేశారు. ప్రస్తుతం ఆ పార్టీకి చెందిన ఒక ప్రముఖనేత క్రిమినల్ నేరాన్ని ఎదుర్కొంటున్నారు. ఇవన్నీ వారి అసంతృప్తిని వెల్లడి చేస్తున్నాయి. రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీ బాధ్యతలు తీసుకున్న నాటి నుంచి రాజకీయాలను మరింత దిగజార్చేపనిలో ఉన్నారు. ఈ తరహా దృశ్యాలను ప్రచారం చేసి, ప్రజల మద్దతు కూడగట్టుకునే ప్రయత్నం చేయడం ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదు. ఏ ప్రధాన పార్టీ కూడా ఇలాంటి చర్యలకు పాల్పడకూడదు' అని అమిత్ షా అన్నారు. తప్పుడు ప్రచారంతో కాంగ్రెస్ ప్రజల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఫేక్ వీడియోలతో కావాలనే తప్పుడు ప్రచారం చేస్తోందన్నారు. ఎప్పుడైనా..ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లు రక్షించేది బీజేపీ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ రిజర్వేషన్లకు మద్దతిచ్చేది కూడా బీజేపీనే అని చెప్పారు. ఇదే విషయాన్ని తాను గతంలో ప్రధాని నరేంద్ర మోదీకి కూడా చెప్పినట్లుగా అమిత్ షా గుర్తుచేశారు. గౌహతిలో విలేకరుల సమావేశంలో అమిత్ షా ఈ కామెంట్స్ చేశారు. 2023లో హోంశాఖ మంత్రి అమిత్ షా మాట్లాడిన వీడియోను ఎడిట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో షేర్ చేయగా అది వైరల్ గా మారింది. అందులో అమిత్ షా.. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లను రద్దు చేస్తామని మాట్లాడినట్లుగా ఉంది. దీంతో రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రిజర్వేషన్లను రద్దు చేసేందుకు బీజేపీ సిద్ధమవుతోందంటూ పలువురు కాంగ్రెస్ నాయకులు కామెంట్స్ చేస్తున్నారు. ఈ ఫేక్ వీడియోను కేంద్ర హోంశాఖ సీరియస్ గా తీసుకుంది. హైదరాబాద్ తో పాటుగా పలు ప్రాంతాల్లో కేసులు నమోదయ్యాయి. కర్ణాటకలో తమ మిత్రపక్షం జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించినవిగా చెప్తున్న అభ్యంతరకర వీడియోలపై స్పందించారు. 'దేశంలో మేం మాతృ శక్తికి అండగా నిలుస్తామన్నది స్పష్టం. అక్కడ అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఇంతవరకు ఎందుకు చర్యలు తీసుకోలేదు. అది ఆ రాష్ట్ర శాంతిభద్రతల అంశం. మేం విచారణకు అనుకూలంగా ఉన్నాం. ఆ ఘటనపై చర్యలు తీసుకుంటామని జేడీఎస్ కూడా ఇప్పటికే ప్రకటించింది' అని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని నియోజకవర్గాలైన అమేఠీ, రాయబరేలీలో రాహుల్ గాంధీ, ప్రియాంకాగాంధీ పోటీ గురించి అడగ్గా..'వారు బరిలో ఉంటారా? లేదా? అనేది తెలీదు. అయితే వారిలో గందరగోళం చూస్తుంటే.. ఆత్మవిశ్వాసం లేనట్లు కనిపిస్తోంది. ఆ పార్టీ అగ్రనేతలు సొంత సీట్లను వదిలిపారిపోయిన పరిస్థితి ఉందని తెలిపారు.

# పార్టీల మనుగడపై దెబ్బ

న్యూఢిల్లీ,ఎట్టకేలకు బిజెపి కోరుకున్నట్లుగా అరవింద్ కేజ్రీవాల్ ఆయన పరివారం జైలుకు వెళ్లింది. హేమంత్ సోరేన్ కూడా జైలులోనే ఉన్నారు. బిఆర్ఎస్ ఎమ్మెల్యేసీ కవిత కూడా జైలులోలనే ఉన్నారు. మొత్తంగా ప్రాంతీయ పార్టీల నేతలను భయపటెటడం ద్వారా బిజెపి దేశంలో బలమైన రాజకీయ పార్టీగా తిరుగులేకుండా చేసుకోవడం కోసం ఎత్తులు వేస్తోంది. బిజెపి మళ్లీ అధికారం లోకి వస్తే మరింతగా వేదింపులు తప్పవన్న బయం కూడా ఉంది. దీంతో ప్రాంతీయ పార్టీలకు దేశంలో జీవన్మరణ సమస్యగా మారింది. వివిధ కేసులతో ఆయా పార్టీల నేతలను వేధిస్తున్న తీరు కారణంగా అవి ఉనికిని కోల్పోయే ప్రమాదంలో పడ్డాయి. జార్ఖండ్ ఢిల్లీ ముఖ్యమంత్రులకు ఇడి వేధింపులు ఇందుకు ఉదాహరణగా చూడాలి. ఢిల్లీలో అధికారాన్ని చేజిక్కించుకోవడం కోసం ఆమ్ ఆద్మీ పార్టీని, ఆ పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేజీవ్రాల్‌ను తుదముట్టించడం కోసం బీజేపీ చేయని ప్రయత్నమంటూ లేదు. ఏమైనా అటు బీజేపీ, ఇటు కాంగ్రెస్ మధ్య ప్రాంతీయ పార్టీలు నలిగిపోయే పరిస్థితి పలు రాష్ట్రాల్లో కనిపిస్తోంది. బిజెపి పనితీరు సక్రమంగా లేకపోవడం వల్లనే కర్నాటక, తెలంగాణలో ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించారు. కర్నాకటలో బిజెపి కరప్షన్ కారణంగా ప్రజలను దూరం చేసుకుంది. తెలంగాణలో కెసిఆర్ అహంకారాన్ని అణచివేసేందుకు ప్రజలు కాంగ్రెస్‌ను ఎంచుకున్నారు. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యం సాధించడం కష్టమని గ్రహించినందువల్లే మోదీ ప్రాంతీయ పార్టీలను లక్ష్యంగా పెట్టుకున్నారా? అన్న అనుమానాలకు ఆస్కారం లేకపోలేదు. లోక్‌సభ ఎన్నికలకోసం వెూదీ అవినీతి అంశాలన్ని ఒక ప్రయోగంగా ఉపయోగించుకుంటున్నారా అన్నది చర్చనీయాంశమవుతోంది. 2014లో లోక్‌సభ ఎన్నికల ప్రచారం తారస్థాయికి చేరుకున్న దశలో నరేంద్రమోదీ ఈ దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయాలని పిలుపు ఇచ్చారు. కాని 9 సంవత్సరాల పాలన తర్వాత కూడా ఆయన దేశాన్ని కాంగ్రెస్ నుంచి విముక్తం చేయలేకపోయారు. కర్ణాటకలో బీజేపీ ఘోరపరాజయం చెందిన తర్వాత దక్షిణాది రాష్ట్రాల్లో బీజేపీకి అవకాశం లేకుండా పోతున్నది. ఇదంతా స్వయంకృతమని తెలంగాణ నిరూపించింది. కర్ణాటకతో పాటు హిమాచల్‌లో కూడా కాంగ్రెస్ అధికారంలోకి రాగలిగింది. తరవాత తెలంగాణలోనూ కాంగ్రెస్ పాగా వేసింది. ఆంధ్రప్రదేశ్‌లోని రెండు ప్రాంతీయ పార్టీల్లో అధికారంలో ఉన్న వైసీపీ రెండోసారి ఎన్నికల్లోనే సంకట పరిస్థితిలో పడింది. తెలుగుదేశంతో రాజకీయంగా పోరాడే బదులు ఎన్నికల సమయంలో కేసులు మోపడమే వైసీపీ అత్మరక్షణలో పడిందనడానికి నిదర్శనం. నిజానికి అరవింద్ కేజ్రీవాల్ ఢిల్లీలో కాంగ్రెస్‌ను దెబ్బతీయడంలో బీజేపీకి సహాయపడ్డారు. పంజాబ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దె దించగలిగారు. ఓ రకంగా కాంగ్రెస్ ముక్త నినాదానికి ప్రయత్నించారు. ఇలా రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఉనికిలేకుండా చేయగలిగారు. గుజరాత్, గోవాలో కాంగ్రెస్ ఓట్లను చీల్చారు, తన సంక్షేమ ఎజెండాయే దేశ వ్యాప్తంగా కాంగ్రెస్‌తో సహా ఇతర పార్టీలు అనుకరించేలా చేయగలిగారు. కాంగ్రెస్ బలహీనపడుతున్న కొద్దీ ఆప్ బలపడింది. అయినప్పటికీ మోదీ సకల ఆయుధాలు కేజ్రీవాల్‌పై ప్రయోగించడంతో ఆయన తన రాజకీయ అస్తిత్వం కోసం పోరాడుతున్నారు. ఆప్ జీవన్మరణ సమస్యలో ఉంది. ప్రాంతీయ పార్టీలు బలహీనపడితే వాటి స్థానంలో బలపడేందుకు కాంగ్రెస్‌కే ఎక్కువ ఆస్కారం ఉన్నది. ఎందుకంటే కాంగ్రెస్ ఓటు బ్యాంకునే ప్రాంతీయ పార్టీలు అధికంగా కొల్లగొట్టాయి. బీజేపీ క్రియాశీలకంగా మారడానికి ముందే ప్రజలు కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతతో ప్రాంతీయ పార్టీలను ఆదరించారు. ఇవాళ దేశంలో ఉన్న అనేక ప్రాంతీయ పార్టీల పుట్టుకకు కాంగ్రెస్ అనుసరించిన విధానాలే కారణం.

# రిజర్వేషన్లపై ఆర్ఎస్ఎస్ కపటవైఖరి



న్యూఢిల్లీ : రిజర్వేషన్లకు ఆర్ఎస్ఎస్ ఎప్పుడూ మద్దతిస్తూనే వచ్చిందని ఆ సంస్థ చీఫ్ మోహన్ భగవత్ అన్నారు. రిజర్వేషన్‌లకు ఆరెస్సెస్ వ్యతిరేకమంటూ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్న వీడియోలపై ఆయన వివరణ ఇస్తూ, రాజ్యాంగం ఇవ్వజూపిన అన్ని రకాల రిజర్వేషన్‌లకు ఆర్ఎస్ఎస్ మద్దతు ఇస్తుందన్నారు.ఆ వీడియోలు బూటకమని అన్నారే కానీ, అందులోని సమాచారం నిజం కాదని గట్టిగా ఆయన చెప్పలేక పోయారు. ఎన్నికల ముందు ప్రజలను మభ్యపుచ్చేందుకు ఆరెస్సెస్, బిజెపి నేతలు ఇటువంటి ప్రకటనలు చేస్తున్నారు. మోహన్ భగవత్ ఇప్పుడు చెబుతున్న మాటలకు గతంలో ఆరెస్సెస్‌కు చెందిన సీనియర్ నాయకులు చేసిన ప్రకటనలకు ఎక్కడా పొంతనే కుదరడం లేదు. పలు సందర్భాల్లో ఆర్ఎస్ఎస్ నేతలు రిజర్వేషన్లపై ఏమన్నారో చూడండి..

1.మన్మోహన్ వైద్య, 2017 : 'రిజర్వేషన్‌లకు అంతం పలకాలి'

2017 జనవరిలో ఆర్ఎస్ఎస్‌కు అప్పట్లో పబ్లిసిటీ చీఫ్‌గా, ప్రస్తుతం సంయుక్త ప్రధాన కార్యదర్శిగా వున్న మన్మోహన్ వైద్య ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ, 'ఒక భిన్నమైన సందర్భం'లో రిజర్వేషన్లు ప్రవేశపెట్టారని, వాటికి కచ్చితంగా ఒక 'కాల పరిమితి' ఉండాలని అన్నారు. 'చారిత్రకంగా జరిగిన అన్యాయానికి చికిత్సగా రాజ్యాంగం రిజర్వేషన్లను అందించింది. అది మన బాధ్యత. రాజ్యాంగం ఏర్పడిన నాటి నుండి వారికి రిజర్వేషన్లు ఉన్నాయి. కానీ, వీటిని శాశ్వతంగా కొనసాగించడం మంచిది కాదని అంబేద్కర్ కూడా అన్నారు. దీనికి ఒక కాలపరిమితి వుండాలి.' అని వైద్య సూచన. జైపూర్ సాహితీ ఉత్సవాల్లో ప్రసంగిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 'ఈ రిజర్వేషన్లను ఇలాగే ఎప్పటికీ కొనసాగించడం వల్ల మతోన్మాదం పెరుగుతుంది' అన్నారు.

2. కె.ఎన్.గోవిందాచార్య, 2016 : 'రాజ్యాంగాన్ని రిజర్వేషన్లకే పరిమితం చేయరాదు'

2016లో వైర్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆర్ఎస్ఎస్ సైద్ధాంతికవేత్త కెఎన్ గోవిందాచార్య మాట్లాడుతూ రాజ్యాంగానికి కొత్త చట్రపరిధిని రూపొందించాల్సి ఉంది. "రిజర్వేషన్లు కొంతవరకు సాయపడవచ్చు, భావోద్వేగంగా కూడా ముఖ్యమే కావచ్చు. కానీ ప్రజలకు సాయపడేలా ఇంకా ఏం చేయగలమో మనం చర్చించాలి." అన్నారు. "మన రాజ్యాంగం చాలా అస్పష్టంగా వుంది. నిర్దిష్టంగా లేదు, పశ్చిమ దేశాల సిద్ధాంతాల కొనసాగింపుగా వుంది. వ్యక్తి కేంద్రంగా, వారి సంక్షేమంపై దృష్టి కేంద్రీకరించింది. మన నాగరితక నాలుగైదు వేల ఏళ్లనాటిది." అని ఆయన పేర్కొన్నారు. కొత్త రాజ్యాంగం అవసరమనే తన వాదనను సమర్థించుకునేయత్నంలో భాగంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

3.ఎం.జి.వైద్య, 2015 : 'ఇప్పుడు రిజర్వేషన్లు అవసరం లేదు'

2015లో ఆర్ఎస్ఎస్ సైద్ధాంతిక ఎం.జి.వైద్య 'ది హిందూ'తో మాట్లాడుతూ, రిజర్వేషన్లను రద్దు చేయాలన్నారు. 'ఇప్పుడు కుల ప్రాతిపదికన రిజర్వేషన్లు అవసరం లేదు. ఎందుకంటే ఏ కులం కూడా వెనుకబడి లేదు. అన్నింటికంటే ముఖ్యంగా, ఎస్సి, ఎస్టిలకు రిజర్వేషన్లు పదేళ్లే కొనసాగించాలి. ఆ తర్వాత కుల ప్రాతిపదిక రిజర్వేషన్‌ను పూర్తిగా రద్దు చేయాలి." అన్నారు. కుల ప్రాతిపదిక రిజర్వేషన్ వల్ల కులాల విభజనలు పూర్తిగా పారద్రోలడానికి బదులుగా మరింత బలపడుతున్నాయి.

4. మోహన్ భగవత్, 2015 : 'రిజర్వేషన్‌ని సమీక్షించాలి'

రాజకీయ ప్రయోజనాల కోసమే రిజర్వేషన్‌ని అమలు చేయడం, అందుచేత 2015లో మోహన్ భగవత్ గురించి సమీక్షించాల్సి ఉంటుంది. "సామాజిక న్యాయానికి కట్టుబడినవారు, యావత్ దేశ ప్రయోజనాల కోసం నిజాయితీగా ఆందోళన చెందే వ్యక్తులు సహా సమాజంలోని కొంతమంది ప్రతినిధులతో కలిపి ఒక కమిటీని ఏర్పాటు చేసి ఏ కేటగిరీలకు, ఎంతకాలం రిజర్వేషన్లు అవసరమో నిర్ణయించాలి." అని అన్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల కమిషన్‌లు వంటి రాజకీయేతర కమిటీలకు దీని బాధ్యతను అప్పగించాలి.. ఆ కమిటీలు నిజాయితీగా, సమగ్రతతో పనిచేస్తున్నాయో లేదో రాజకీయ అధికారులు పర్యవేక్షించాలని అన్నారు.2019లో ఆయన తన వైఖరేమిటన్నది స్పష్టంగా చెప్పలేదు కానీ రిజర్వేషన్లకు అనుకూలమైనవారు, వాటిని వ్యతిరేకించే వారి మధ్య సామరస్య వాతావరణంలో చర్చలు జరగాలి.

## మోడీ చెప్పేవాన్ని అబద్ధాలే

న్యూఢిల్లీ,భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీపై కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. నాజీ రాజకీయ వేత్త అయిన జోసెఫ్ గోబెల్స్‌ను మోడీ స్ఫూర్తిగా తీసుకున్నారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఇవాళ (సోమవారం) ఆయన ట్విట్టర్ (ఎక్స్)లో పోస్ట్ చేశారు. మీకు ఒక అబద్దాన్ని చెప్పి దానిని పదే పదే పునరావృతం చేయడం ద్వారా చివరికి ప్రజలు దానినే నమ్ముతారని గోబెల్స్ వ్యాఖ్యానించేవారని ఆయన చెప్పారు. కాబట్టి, రాజకీయ శాస్త్రంలో ఎంఏ పూర్తి చేసిన మోడీ ఖచ్చితంగా గోబెల్స్ ప్రచార

# నయా గోబెల్స్ కెసిఆర్

హైదరాబాద్, కేసీఆర్‌ను చూస్తే గోబెల్స్ మళ్లీ పుట్టాడనిపిస్తోందని సిఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. వెళ్లి ప్రతి చోట ఉస్మానియా యూనివర్శిటీపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. నీరు, విద్యుత్ కొరత కారణంగా తెలంగాణలోని యూనివర్శిటీలు మూసివేస్తున్నారన్న ప్రచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తిప్పికొట్టారు. గత రెండు మూడు రోజుల నుంచి జరుగుతున్న ప్రచారంపై ఎక్స్ వేదికగా స్పందించిన రేవంత్ రెడ్డి... గతంలో కూడా వేసవి సెలవులు సమయంలో ఇలాంటి సర్క్యులర్ వచ్చిందని అన్నారు. అదేదో ఇప్పుడే వచ్చినట్టు కొందరు పనిగట్టుకొని ప్రచారం చేస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో రేవంత్ రెడ్డి చేసిన పోస్టులో ఏమన్నారంటే...'మొన్న సూర్యాపేటలో, నిన్న మహబూబ్ నగర్‌లో, ఈ రోజు ఉస్మానియా యూనివర్సిటీకి సంబంధించి తప్పుడు సమాచారాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లడానికి శాయశక్తులా ప్రయత్నిస్తున్నాడు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న 2023 మే లో కూడా యూనివర్సిటీ చీఫ్ వార్డెన్ న్ వేసవి సెలవులకు సంబంధించి, నెల రోజుల పాటు హాస్టళ్లు, మెస్‌లు మూసివేయడం గురించి నోటీసునే జారీ చేశారు. అందులో కూడా విద్యుత్, నీటి కొరతల గురించి ప్రస్తావించారు. కాంగ్రెస్ వచ్చాకే యూనివర్సిటీ మూసేస్తున్నట్టు దిక్కుమాలిన దివాళా కోరు ప్రచారం చేయడం కేసీఆర్ దిగజారుడుతనానికి పరాకాష్టఅని రేవంత్ విమర్శలు చేశారు.

# కూటమి దెబ్బ...!

అమరావతి,జాతీయ రాజకీయాలు ఎలా ఉంటాయో ఎవరికీ తెలియదు ఎన్నికల షెడ్యూల్ ప్రకటించక ముందు వరకూ టోటల్ గా బీజేపీకి వాతావరణం కనిపించేలా కనిపించింది. కానీ ఆ తరువాత నెమ్మదిగా మారుతున్నట్లుగా. ఇండియా పుంజుకుంటున్న ఛాయలు కూటమిగా కనిపిస్తున్నాయి. అదే కాదు వరస బెట్టి రెండు విడతలుగా జరిగిన ఎన్నికల్లో పోలింగ్ శాతం చూస్తే గత ఎన్నికల కంటే తక్కువగా నమోదు అయింది.దాంతో ఎవరికి అధికారం దక్కుతుంది అన్నది చర్చగా మారింది. ఎవరికీ మెజారిటీ రాకపోవచ్చు అన్న కొత్త చర్చ కూడా తెర పైకి వస్తోంది. అక్కడ చూస్తే ఈసారి మోడీ వేవ్ పెద్దగా లేదు అని ప్రచారం అయితే పెద్ద ఎత్తున సాగుతోంది. మోడీకి మూడవ ఛాన్స్ లేదు అని అంటున్నారు. అలాంటి ప్రచారం ఎందుకు జరుగుతోందో తెలియదు కానీ చాలా జోరుగా సాగుతోంది.అదే నిజమై ఎన్డీయేకి కూటమి ఓటమి వస్తే కనుక కాంగ్రెస్ నాయకత్వంలో ఇండియా అధినేత చంద్రబాబుకు కానీ వైసీపీ అధినేత వైఎస్ జగన్ కి కానీ అది పెద్ద దెబ్బగా మారుతుందని అంటున్నారు. ఇక ఏపీలో అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ గెలిచినా లేక చంద్రబాబు గెలిచినా ప్రభుత్వం ప్రభుత్వం మారితే మాత్రం దారుణమైన ఇక్కట్లు తప్పవని అంటున్నారు.ఇక విచ్చలవిడిగా పథకాలను ప్రకటించినా వాటి అమలుకు ప్రభుత్వం అప్పులు చేసుకునేందుకు వెసులుబాటు కూడా ఇవ్వదని అంటున్నారు. ఎఫ్ఆర్ఎంబీ చట్టం ప్రకారం చూస్తే అప్పులకు ఒక పరిమితి ఉంది. దానిని దాటి ఇచ్చేందుకు కూడా కాంగ్రెస్ కూటమిని అసలు ఇష్టపడలేమని అంటున్నారు.ఏపీలో తమకు వ్యతిరేకంగా ఉన్న ప్రభుత్వానికి నిధులు ఇచ్చి అప్పులు ఇచ్చి పేరు తీసుకుని వచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకు ఆలోచిస్తుంది అని కూడా ప్రశ్న. అంతే కాదు కాంగ్రెస్ నాయకత్వంలో ప్రభుత్వం వస్తే ఏపీలో పుంజుకోవడానికి ప్రత్యేక హోదా కూడా కచ్చితంగా ఇస్తుంది అని అంటున్నారు. ఆ విధంగా జనాలను తమ వైపునకు తిప్పుకుంటుంది అని అంటున్నారు.అలా అని ఎన్డీయే కూటమి ప్లేస్ లో ఇండియా కూటమి వస్తే కనుక అప్పులు పెద్దగా పుట్టవని అంటున్నారు. అపుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీల ప్రకారం వెల్ ఫేర్ స్కీమ్స్ ని ఎలా చేస్తారు అన్నది అతి పెద్ద ప్రశ్నగానే ఉంటుంది. టీడీపీ అధినేత తరచూ చెబుతున్న మాటలు ఏంటి అంటే సంపదను సృష్టించి పథకాలకు ఖర్చు పెట్టారు. కానీ ఇప్పటికిపుడు సంపద సృష్టించడం కష్టసాధ్యమైన వ్యవహారం.పైగా నెల వస్తే చాలు జీతాల నుంచి అన్నీ ఖర్చులతో కూడుకున్నవే. బడ్జెట్ ఎంత అయినా సరిపోదు. ఏపీకి పెద్దగా ఆదాయం లేదు. దాంతో జగన్ కి అయినా చంద్రబాబుకు అయినా ఇండియా కూటమి వస్తే ఇబ్బందులు అన్నవి ఒక లెవెల్ లో ఉంటాయని అంటున్నారు. ఏపీలో ఆదాయ మార్గాలను పెంచడం అన్నది మాత్రం ఇద్దరిలో ఎవరి వల్ల తక్షణం జరిగే వ్యవహారం కాదు. అది ఆర్థికవేత్తలు కూడా అంగీకరించే విషయం అంటున్నారు.ఇక బ్యాంకుల నుంచి పుట్టే అప్పులు కూడా లేకుండా టైట్ చేస్తారు అని అంటున్నారు. ఈ నేపథ్యంలో నుంచి చూసినపుడు ప్రజలకు ప్రాంతీయ పార్టీల మీద మోజు లేకుండా పోవాలి. వారు కేంద్రం అండ లేకుండా ఏమీ చేయలేరు అన్న నిర్ణయానికి రావాలి. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా కూడా ఆ పార్టీలకు చెడ్డ పేరు రావాలి. ఇలాగే కాంగ్రెస్ వ్యూహాలు సాగుతాయి అంటున్నారు.ఇక ఏపీకి ప్రత్యేక హోదా ఇచ్చి కాంగ్రెస్ ఆంధ్రాను హత్తుకుంటుందని దగ్గరకు తీసుకుని తనదైన ట్రెడిషనల్ ఓటు బ్యాంక్ ని అంతా జమ చేసుకుని 2029 నాటికి గట్టి పడుతుందని అంటున్నారు. మొత్తానికి రాజకీయాల్లో ప్లాన్ ఏ అని ఒక్క దానినే పట్టుకుని కూర్చునేది. కాదు ప్లాన్ బీ ప్లాన్ సీ కూడా ఉండాలి.చిత్రమేంటి అంటే ఏపీలో టీడీపీ కానీ వైసీపీనే నమ్ముకుని ముందుకు సాగుతున్నాయి. కనీసం న్యూట్రల్ గా కూడా లేదు. ఆ తర్వాత రేపు ఏమి జరుగుతుంది, అలా వ్యతిరేక ప్రభుత్వం అక్కడ ఏర్పడితే ఏమి చేయాలన్నది మాత్రం ఈ ఇద్దరు నేతలు ఇప్పటికి అయితే గుర్తించినట్లు లేదు అన్న విశ్లేషణలు ఉన్నాయి. ఇండియా వస్తే కనుక రెండు ప్రాంతీయ పార్టీలకు కూటమి భారీ చెక్ పెట్టడం ఖాయమని మాత్రం వినిపిస్తున్న మాట.

# తెలంగాణలో మళ్లీ కెసిఆర్‌దే హవా

సూర్యాపేట, తెలంగాణలో మళ్లీ కేసీఆర్ హవా మొదలైంది. కేసీఆర్‌తోనే తమకు రక్ష అని ప్రజలు నమ్ముతున్నారని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సూర్యాపేట నియోజకవర్గంలో ఇంటింటికి ప్రచారానికి జగదీష్ రెడ్డి శ్రీకారం చుట్టారు. సూర్యాపేట రూరల్ మండలం సోలిపేట, సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి పలు వార్డులలో గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. నాలుగేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రభుత్వ కక్షపూరిత వైఖరి, నిర్లక్ష్యం, అవగాహన రాహిత్యంతో తాము ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజలే మాకు వివరిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ ఇద్దరు తోడు దొంగలే అని, వారి రాద్ధాంతాలను ప్రజలు గమించారని పేర్కొన్నారు. కాంగ్రెస్, బీజేపీ లోపాయకారీ ఒప్పందాలు ఒక్కొక్కొటిగా బహిర్గతమైతున్నాయని వివరించారు. బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల రద్దు పేరుతో మొత్తం రిజర్వేషన్ల రద్దుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. ÷రిళిటీసుల డ్రామాతో మోదీతో రేవంత్ లోపాయికారీ ఒప్పందం బయటపడిందన్నారు. ఆ ఒప్పందంలో భాగమే రేవంత్ కి నోటీసుల డ్రామాలు అనీ ఆరోపించారు. బీజేపీకి రేవంత్‌తో ఒప్పందం లేకుంటే కవితను అరెస్ట్ చేసినట్లు అరెస్ట్ చేయాలి డిమాండ్ చేశారు. ఆరు రోజుల కేసీఆర్ పర్యటనతో వార్ వన్ సైడే అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత రాష్ట్ర పరిస్థితుల్లో మార్పు తథ్యం అన్నారు.

# నాడు వారే బలం.. బలగం.. నేడు వారే పార్టీకి శిరోభారం..

ఉత్తరప్రదేశ్ రాజకీయాలు పూర్తిగా వెనుకబడిన వర్గాలచుట్టూనే తిరుగుతున్నాయి. రాష్ట్రంలోని ఓబీసీ జనాభాలో అత్యధికంగా యాదవ సామాజికవర్గం ఉంది. యాదవ ఓటు బ్యాంకు ఆధారంగా సమాజ్‌వాదీ పార్టీ వ్యవస్థాపకులు ములాయం సింగ్ యాదవ్ మూడు పర్యాయాలు ముఖ్యమంత్రి పీఠం అధిరోహించగా.. ఆయన కుమారుడు అఖిలేష్ యాదవ్ ఒక పర్యాయం ముఖ్యమంత్రిగా అధికారం చెలాయించారు. యాదవ ఓటుబ్యాంకుకు ముస్లిం ఓటుబ్యాంకును జోడించి నాలుగు పర్యాయాలు అధికారాన్ని చేపట్టిన సమాజ్‌వాదీ పార్టీ తమ పాలనలో ఈ రెండు వర్గాలు పెద్దపీట వేసింది. ఈ క్రమంలో సమాజ్‌వాదీ పార్టీ అంటేనే యాదవ-ముస్లిం పార్టీగా ముద్ర మీద వేసుకుంది.ఒకప్పుడు అధికారాన్ని అందించిన ఈ సామాజిక సమీకరణాలే ఇప్పుడు ఆ పార్టీకి భారంగా, శాపంగా మారాయి. ఇదివరకు ఓబీసీలు, ముస్లింలు ఓటేస్తే చాలు.. సమాజ్‌వాదీ గెలుపొందగలిగేది. కానీ 2014 తర్వాత నుంచి పరిస్థితులు మారాయి. ఉత్తరప్రదేశ్‌లో యాదవ సామాజికవర్గానికి చెందిన ఓటర్లు రాష్ట్ర జనాభాలో 8 శాతం ఉన్నారు. ఓబీసీ జనాభాలో యాదవులు 20 శాతం వరకు ఉన్నారు. అంటే ప్రతి ఐదుగురు ఓబీసీల్లో ఒకరు యాదవ వర్గానికి చెందినవారని అర్థమవుతోంది. సమాజ్‌వాదీ దృష్టిలో ఓబీసీలు అంటే యాదవులు మాత్రమేనని, యాదవేతర ఓబీసీలకు ఆ పార్టీలో ప్రాధాన్యత లేదు అని మిగతా వర్గాలు గ్రహించాయి. వారిని భారతీయ జనతా పార్టీ (%దీజీూ%) తమ ఓటుబ్యాంకుగా మార్చుకుంది. అంటే ప్రతి ఐదుగురు ఓబీసీల్లో ఒక యాదవ ఓటరు మినహా మిగతా నలుగురు ఓబీసీ ఓటర్లు బీజేపీకి దగ్గరైన పరిస్థితి కనిపిస్తోంది. ఈ పరిస్థితి సమాజ్‌వాదీకి శరాఘాతంగా మారింది. ఫలితంగా వరుస ఓటములు చవిచూస్తూ వచ్చింది. చివరకు 2019 సార్వత్రిక ఎన్నికల్లో బహుజన్ సమాజ్ పార్టీ (%దీూ%)తో జట్టుకట్టి పోటీ చేసినా ఫలితం లేకపోయింది.అందుకే ఈసారి తమకు భారంగా, శాపంగా మారిన యాదవ పరివారం నుంచి దూరంగా జరిగింది. ఆ పార్టీ ఆవిర్భావించినప్పటి నుంచి ఇప్పటి వరకు తొలిసారిగా అతి తక్కువ సంఖ్యలో యాదవులకు సీట్లు ఇవ్వగా.. ఆ సీట్లన్నీ ములాయం కుటుంబ సభ్యులవే కావడం మరో కీలకాంశం. అంటే ములాయం కుటుంబేతర యాదవ నేతలెవరికీ ఈసారి సీట్ దక్కలేదు. మరోవైపు ఈ వర్గం నుంచి రాబట్టుకునే ఓట్లు పెద్దగా లేవని గ్రహించిన బీజేపీ సైతం ఒక్క సీటు (దినేశ్ లాల్ యాదవ్ నిరాహువా)తోనే సరిపెట్టింది. బీఎస్పీ అధినేత్రి మాయావతి మాత్రం వ్యూహాత్మకంగా సమాజ్‌వాదీతో సమానంగా యాదవ్ అభ్యర్థులకు సీట్లు కేటాయించారు.2024 లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రంలోని మొత్తం 80 స్థానాల్లో 62 స్థానాల్లో సమాజ్‌వాదీ పోటీ చేస్తోంది. మిగిలిన స్థానాల్లో మిత్రపక్షాలు పోటీ చేస్తున్నాయి. ఈ 62 మందిలో సమాజ్‌వాదీ తరఫున పోటీ చేస్తున్న ఐదుగురు యాదవ్ అభ్యర్థుల్లో అఖిలేష్ యాదవ్ స్వయంగా కన్నౌజ్ స్థానం నుంచి బరిలోకి దిగారు. ఆయన సతీమణి డింపుల్ యాదవ్ మెయిన్‌పురి స్థానం నుంచి పోటీ చేస్తున్నారు. అజంగఢ్ నుంచి ధర్మేంద్ర యాదవ్ పోటీ చేస్తుండగా.. శివపాల్ యాదవ్ కుమారుడు ఆదిత్య యాదవ్ బదౌన్ నుంచి, రాంగోపాల్ యాదవ్ కుమారుడు అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్ నుంచి పోటీ చేస్తున్నారు. ములాయం కుటుంబానికి చెందిన వీరికి మినహా యాదవ సామాజిక వర్గానికి చెందిన ఏ ఒక్క నేతకు సమాజ్‌వాదీ పార్టీ టికెట్ కేటాయించలేదు.సమాజ్‌వాదీ పార్టీ ఆవిర్భవించిన తర్వాత లోక్‌సభ ఎన్నికల్లో ఇంత తక్కువ మంది యాదవులకు టికెట్లు ఇవ్వడం ఇదే తొలిసారి. పార్టీ 1992లో ఏర్పడిన తర్వాత 1996లో తొలిసారిగా లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసింది. ఆ ఎన్నికల్లో ఎస్పీ 8 మంది యాదవ్ అభ్యర్థులను నిలబెట్టింది. దీని తర్వాత, 1998లో 10 మంది, 1999లో 9 మంది, 2004లో 9 మంది, 2009లో 11 మంది, 2014లో 13 మంది, 2019లో 11 మంది యాదవ సామాజికవర్గానికి చెందిన నేతలు అభ్యర్థులుగా బరిలోకి దిగారు. అలా సమాజ్‌వాదీ పార్టీ ఏర్పడినప్పటి నుంచి 2014 వరకు అత్యధికంగా 13 మంది యాదవ అభ్యర్థులను నిలబెట్టగా, కనిష్టంగా 1996లో 8 మంది అభ్యర్థులను బరిలోకి దింపినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఈసారి ఆ కనిష్టం కంటే తక్కువ సంఖ్యలో అఖిలేష్ యాదవ్ కేవలం ఐదుగురు యాదవ నేతలను మాత్రమే బరిలోకి దించి భిన్నమైన రాజకీయ ఎత్తుగడ వేశారు.2014లో 13 మంది యాదవ సామాజికవర్గ అభ్యర్థులకు ఎస్పీ టిక్కెట్లు ఇవ్వగా, అందులో ములాయంతో సహా ఐదుగురు నేతలు విజేతలుగా నిలిచారు. అలాగే 2019లో 11 మంది యాదవులకు టిక్కెట్లు లభించగా, పార్టీ కేవలం 5 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అందులో ములాయం సింగ్ యాదవ్, అఖిలేష్ యాదవ్ మినహా యాదవ అభ్యర్థులెవరూ ఎన్నికల్లో గెలుపొందలేకపోయారు. అందుకే ఈసారి ములాయం కుటుంబేతర యాదవ నేతలను బరిలోకి దించడం లేదని తెలుస్తోంది. యాదవ ఓటర్ల సంఖ్య ఎక్కువగా ఉన్న పూర్వాంచల్ ప్రాంతంలోనూ ఒకే ఒక్క సీటును తమ కుటుంబానికి చెందిన ధర్మేంద్ర యాదవ్‌కు కేటాయించింది తప్ప మరెవరికీ టికెట్ కేటాయించలేదు.

యాదవ అసంతృప్తులపై మాయావతి కన్ను!

ఓవైపు సమాజ్‌వాదీ పార్టీ తమపై పడ్డ ముద్రను చెరిపేసుకోవడం కోసం యాదవ నేతలకు సీట్లు కట్ చేసి దూరం పెడుతుంటే.. బీఎస్పీ అధినేత్రి మాయావతి మాత్రం ఈసారి యాదవ సామాజికవర్గం నుంచి నలుగురు అభ్యర్థులను బరిలోకి దింపారు. మెయిన్‌పురి నుంచి శివప్రసాద్ యాదవ్, రాయ్ బరేలీ నుంచి ఠాకూర్ ప్రసాద్ యాదవ్, సీతాపూర్ నుంచి మహేంద్ర యాదవ్, బల్లియా నుంచి లాలన్ యాదవ్‌లకు బీఎస్పీ లోక్‌సభ టికెట్ ఇచ్చింది. 2004లో రాష్ట్రంలో ములాయం సింగ్ యాదవ్ అధికారంలో ఉన్నప్పుడు నలుగురు యాదవ్ సామాజికవర్గానికి చెందిన ఎంపీలు బీఎస్పీ టిక్కెట్‌పై గెలుపొంది ఎంపీలు అయ్యారు.అంతేకాదు, ఆ పార్టీ తరఫున ఎన్నికైన మొదటి ఎంపీ కూడా యాదవ్ సామాజికవర్గానికి చెందినవాడే. యాదవ్ కమ్యూనిటీ ఏ రోజూ మాయావతి ప్రధాన ఓటు బ్యాంకు కాదు. అయినప్పటికీ యాదవ్ ఎంపీలు బీఎస్పీ నుంచి ఎన్నికయ్యారు. యాదవ ఓటర్లు ఎక్కువ సంఖ్యలో ఉన్న పూర్వాంచల్ ప్రాంతం నుంచే బీఎస్పీ టిక్కెట్‌పై యాదవ ఎంపీలు గెలుస్తూ వచ్చారు. అందుకే బీఎస్పీ ఈసారి ఇటావా బెల్ట్‌లో ఒక్క టిక్కెట్టును, అవధ్‌లో మిగిలిన రెండు, పూర్వాంచల్ ప్రాంతంలో ఒక టికెట్‌ను ఇచ్చింది. మెయిన్‌పురి సీటు మినహా మరే సీటులోనూ బీఎస్పీ అభ్యర్థికి, యాదవ వర్గానికి మధ్య ముఖాముఖి పోరు లేదు. ఈ పరిస్థితుల్లో యాదవ ఓట్లు బీఎస్పీ యాదవ అభ్యర్థుల వైపు మొగ్గు చూపితే, అది సమాజ్‌వాదీకి మరింత నష్టం కల్గించే ప్రమాదం ఉంది.ఇటావా, ఎటా, ఫరూఖాబాద్, మెయిన్‌పురి, ఫిరోజాబాద్, కన్నౌజ్, బదౌన్, అజంగఢ్, ఫైజాబాద్, బల్లియా, సంత్ కబీర్ నగర్, జాన్‌పూర్, రాయ్ బరేలీ, కుషీనగర్ వంటి నియోజకవర్గాల్లో యాదవుల ఆధిపత్యం కొనసాగుతోంది. రాష్ట్రంలోని 44 జిల్లాల్లో యాదవుల సంఖ్య 9 శాతం ఉండగా, 10 జిల్లాల్లో వీరి సంఖ్య 15 శాతానికి పైగా ఉంది.



పూర్వాంచల్, అవధ్ మరియు బ్రిజ్ ప్రాంతాలలో యాదవ్ ఓటర్లు అభ్యర్థుల గెలుపోటములను నిర్ణయించే స్థాయిలో ఉన్నారు.

ములాయం హయాంలో పెరిగిన ఆధిపత్యం

మండల్ కమీషన్ తర్వాత, ఉత్తర్‌ప్రదేశ్ యాదవ సామాజికవర్గం ఏకతాటిపైకి వచ్చింది. అది సమాజ్‌వాదీ పార్టీ వెన్నెముకగా మారింది. ఈ యాదవ ఓటర్ల బలంతో ములాయం సింగ్ యాదవ్ మూడుసార్లు, అఖిలేష్ యాదవ్ ఒకసారి ముఖ్యమంత్రి అయ్యారు. అయితే, %ఠూ% రాజకీయ అరంగేట్రం కంటే ముందు, రామనరేష్ యాదవ్ జనతా పార్టీ నుండి ఉత్తర్ ప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత ఆయన కాంగ్రెస్‌లో చేరినప్పటికీ ములాయం సింగ్ తరహాలో యాదవ నేతగా ముద్ర వేయలేకపోయారు. యూపీలో ఎస్పీ హయాంలో యాదవ సామాజికవర్గం రాజకీయంగానే కాకుండా ఆర్థికంగా, సామాజికంగా, విద్యాపరంగా కూడా చాలా బలంగా తయారైంది. ములాయం, అఖిలేష్ ప్రభుత్వంలో యాదవులదే పైచేయి. ములాయం సింగ్ పొలిటికల్ గ్రౌండ్‌ను సరిగ్గా సిద్ధం చేసుకున్న తర్వాతకుటుంబీకులకు అప్పగించారు.అజంగఢ్, మెయిన్‌పురి, కన్నౌజ్, ఫిరోజాబాద్, బదౌన్, సంభాల్ వంటి పార్లమెంటు స్థానాల్లో ములాయం కుటుంబమే ఆధిపత్యం ప్రదర్శిస్తూ వచ్చింది. ములాయం సింగ్ శాసనసభ నుండి లోక్‌సభ వరకు రాజకీయాల్లో తన అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. 1996లో ములాయం సింగ్ యాదవ్ మెయిన్‌పురి, సంభాల్ స్థానాల నుంచి ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించారు. రెండింటిలో ఒకదాన్ని వదులుకుని తన కుటుంబ సభ్యులకు అప్పగించడం ద్వారా ములాయం కుటుంబ సభ్యులు పార్లమెంటుకు చేరుకునే ప్రక్రియ మొదలైంది.1998లో ములాయం సింగ్ సంభాల్ నుంచి తిరిగి ఎన్నికయ్యారు. అయితే 1999 ఎన్నికల్లో ములాయం సింగ్ మెయిన్‌పురి, కన్నౌజ్ స్థానాల నుండి ఎన్నికల్లో పోటీ చేసి రెండు స్థానాల్లో విజయం సాధించారు. కన్నౌజ్ సీటును విడిచిపెట్టిన ములాయం, అక్కణ్ణుంచి అఖిలేష్ యాదవ్‌ను బరిలోకి దించి ఎంపీని చేశారు. 2004లో ములాయం కుటుంబం నుంచి ముగ్గురు ఎన్నికల్లో పోటీ చేశారు. ములాయం సింగ్ మెయిన్‌పురి నుండి, అఖిలేష్ యాదవ్ కన్నౌజ్ నుండి మరియు రామ్ గోపాల్ యాదవ్ సంభాల్ నుండి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ముగ్గురు సభ్యులు విజయం సాధించారు. 2004లో ములాయం సింగ్ యాదవ్ యూపీ ముఖ్యమంత్రి అయినప్పుడు మెయిన్‌పురి సీటును విడిచిపెట్టారు. అప్పుడు అక్కణ్ణుంచి ధర్మేంద్ర యాదవ్ ఎంపీ అయ్యారు. 2009 ఎన్నికల్లో ములాయం కుటుంబం నుంచి నలుగురు పోటీ చేశారు.ములాయం సింగ్ మెయిన్‌పురి నుంచి, ధర్మేంద్ర యాదవ్ బదౌన్ నుంచి పోటీ చేశారు. ఫిరోజాబాద్, కన్నౌజ్ స్థానాల నుంచి అఖిలేష్ యాదవ్ అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఆ స్థానాలను గెలుచుకోవడంలో అందరూ విజయం సాధించారు. ఆ తర్వాత అఖిలేష్ యాదవ్ ఫిరోజాబాద్ స్థానాన్ని వదిలిపెట్టి తన సతీమణి డింపుల్ యాదవ్‌ను బరిలోకి దించారు. అయితే ఆమె అప్పుడు గెలవలేకపోయారు. 2014లో ములాయం కుటుంబానికి చెందిన ఐదుగురు ఎన్నికల్లో పోటీ చేయగా మొత్తం ఐదుగురు విజయం సాధించారు.

2019లో కుటుంబం పనితీరు ఎలా ఉంది?

2014 ఎన్నికల్లో ములాయం సింగ్ యాదవ్ మెయిన్‌పురి, అజంగఢ్ స్థానాల నుండి ఎన్నికల్లో పోటీ చేశారు. డింపుల్ యాదవ్ కన్నౌజ్ నుంచి, ధర్మేంద్ర యాదవ్ బదౌన్ నుంచి, అక్షయ్ యాదవ్ ఫిరోజాబాద్ నుంచి పోటీ చేశారు. ములాయం సింగ్ మెయిన్‌పురి సీటును వదులుకున్నారు, ఆ తర్వాత తేజ్ ప్రతాప్ యాదవ్ ఎన్నికల్లో విజయం సాధించారు. 2014లో ములాయం కుటుంబానికి చెందిన ఆరుగురు కలిసి పార్లమెంటులో ఉన్నారు. ఐదుగురు లోక్‌సభ సభ్యులు, రామ్‌గోపాల్ యాదవ్ రాజ్యసభ సభ్యుడిగా కొనసాగారు. 2019లో ములాయం కుటుంబం నుంచి ఆరుగురు సభ్యులు లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేశారు. అందులో అజంగఢ్ నుంచి అఖిలేష్ యాదవ్, మెయిన్‌పురి నుండి ములాయం సింగ్ యాదవ్ మాత్రమే గెలుపొందారు. కన్నౌజ్ నుంచి డింపుల్ యాదవ్, బదౌన్ నుంచి ధర్మేంద్ర యాదవ్, ఫిరోజాబాద్ నుంచి అక్షయ్ యాదవ్, శివపాల్ యాదవ్ ఓడిపోయారు.ఈ పరిస్థితుల్లో 2024 లోక్‌సభ ఎన్నికల్లో ములాయం కుటుంబానికి చెందిన సభ్యులు తమ తమ స్థానాల్లో పోటీ చేస్తున్నారు. అయితే సోనియా, రాహుల్ గాంధీలు పోటీ చేస్తున్న రాయ్ బరేలి, అమేఠీ స్థానాలపై స్పెషల్ ఫోకస్ పెట్టి రాహుల్ గాంధీని ఓడించిన బీజేపీ, ఈసారి ములాయం పరివారం పోటీ చేస్తున్న స్థానాలపై అదే తరహా వ్యూహాలను అమలు చేస్తోంది. ఓవైపు యాదవేతర ఓబీసీలను ఏకం చేస్తూ.. మరోవైపు యాదవ ఓటు బ్యాంకు నుంచి కూడా చీలిక తెచ్చేందుకు ప్రయత్నాలు సాగిస్తోంది.

ఏకాకిగా మారిన యాదవ పరివారం

ఉత్తరప్రదేశ్ రాజకీయాల్లో ప్రభావవంతమైన వర్గంగా మారిన యాదవులను అన్ని రాజకీయ పార్టీలు కలిసి చిన్నాభిన్నం చేసే పనిలో పడ్డాయని యాదవ మహాసభ అధ్యక్షుడు అనురాగ్ యాదవ్ అన్నారు. యూపీలోని అన్ని పార్టీలు యాదవ సామాజికవర్గాన్ని నిరాశపరిచాయని, వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఏ పార్టీ టిక్కెట్లు ఇవ్వలేదని మండిపడ్డారు. ఎస్పీ ఐదు టిక్కెట్లు ఇవ్వగా, మొత్తం ఐదుగురూ ములాయం కుటుంబ సభ్యులేనని వాపోయారు. వారిని యాదవ సమాజంగా చూడలేమని తెలిపారు. అఖిలేష్ యాదవ్ తన సొంత కమ్యూనిటీని విస్మరించి ఇతర ఓబీసీ కులాలకు ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. సమాజ్‌వాదీ పార్టీ యాదవుల కంటే కుర్మీ-పటేళ్లకే ఎక్కువ టిక్కెట్లు కేటాయించింది.అయితే యాదవ సామాజికవర్గాన్ని దూరం పెట్టడం ద్వారా మిగతా ఓబీసీ ఓటర్లను ఆకట్టుకోవాలన్న సమాజ్‌వాదీ పార్టీకి.. రెండు విధాలా చేటు జరిగే పరిస్థితి కనిపిస్తోంది. అటు సొంత యాదవ సామాజికవర్గంలో అసంతృప్తి సెగలు, మరోవైపు యాదవేతర ఓబీసీలు ఇప్పటికే ఇతర పార్టీల్లో పాతుకుపోవడం వల్ల మేలు కంటే నష్టమే ఎక్కువ జరగవచ్చన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.

# పోలింగ్ విధులపై శిక్షణ...

భూపాలపల్లి, లోక్‌సభ ఎన్నికల్లో పోలింగ్ విధులపై మే 1, 2 ,3 తేదీల్లో ట్రైనింగ్ క్లాసులు నిర్వహించనునట్లు జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ నిర్వహణ తదుపరి పీవో, ఏపీవోలకు విధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. మే 1, 2న 397 మంది పీఓలు, 425 మంది ఏపీఓలకు, 3న 789 మంది ఓపీవోలకు శిక్షణ ఉంటుందన్నారు.ఉదయం 9 గంటలకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల, మాంటిసోరి ఉన్నత పాఠశాలలో రిపోర్టు చేయాలన్నారు. శిక్షకు అన్ని ఏర్పాట్లు చేయాలని స్టాఫ్ మేనేజ్?మెంట్ ఆఫీసర్లను ఆయన ఆదేశించారు.

# గాజు గుర్తుపై హైకోర్టుకు జనసేన

అమరావతి, స్వతంత్ర అభ్యర్థులకు గాజు గ్లాసు గుర్తు కేటాయిస్తూ ఈసీ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టులో జనసేన పిటిషన్ వేసింది. తమకు కేటాయించిన గాజు గ్లాసును ఇతర అభ్యర్థులకు కేటాయించొద్దంటూ ఆ పార్టీ జనరల్ సెక్రటరీ ఈ పిటిషన్‌లో కోరారు. ఈ గుర్తును ఫ్రీ సింబల్ నుంచి తొలగించాలని ఈసీకి వినతి పత్రం ఇచ్చామని ఆ పార్టీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. రెండోసారి కూడా వినతిపత్రం ఇచ్చినా ఇప్పటివరకూ నిర్ణయం తీసుకోలేదన్నారు. తెదేపా, భాజపాతో జనసేన పొత్తులో ఉన్న కారణంగా.. ఈ గుర్తును స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించటం వల్ల కూటమికి నష్టం వస్తుందన్నారు. మరోవైపు జనసేన ఇచ్చిన అభ్యర్థనపై 24 గంటల్లో ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంటుందని ఈసీ తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం తదుపరి విచారణను బుధవారానికి వాయిదా వేసింది. ఈ వ్యాజ్యంలో తెదేపా సైతం వాదనలు వినిపించేందుకు అనుబంధ పిటిషన్ వేసింది. జనసేన పోటీలో లేని పలు శాసనసభ, లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో స్వతంత్ర అభ్యర్థులకు ఎన్నికల సంఘం 'గాజు గ్లాసు' గుర్తు కేటాయించింది. తెదేపా, భాజపాతో పొత్తుల్లో భాగంగా జనసేన 21 శాసనసభ, 2 లోక్‌సభ స్థానాల్లో పోటీచేస్తోంది. ఆ పార్టీ బరిలో లేని నియోజకవర్గాల్లో గాజు గ్లాసు గుర్తును ఎన్నికల సంఘం ఫ్రీ సింబల్స్ జాబితాలో పెట్టి, స్వతంత్ర అభ్యర్థులకు కేటాయించింది. ఎన్డీయే కూటమి ఓటర్లలో గందరగోళం సృష్టించి, ఓట్లు చీల్చేందుకు వైకాపాయే ఈ కుట్రకు తెరలేపిందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి.

# చెలగాటం వెనక ..?

న్యూఢిల్లీ,ఈసారి ఎన్నికల్లో భావోద్వేగమైన అంశాలు అయితే ఏవీ లేవు. రామమందిరం పూర్తి చేసిన బీజేపీకి హిందూత్వ నినాదం కలసి వస్తుందని అంచనా వేసుకుంది. కానీ అది సరిపోవడం లేదు అని గ్రహించింది. ఇవన్నీ ఇలా ఉంటే సడెన్ గా బీజేపీ ముస్లిం రిజర్వేషన్ల నినాదం ఎత్తుకుంది. మత పరమైన రిజర్వేషన్లు దేశానికి మంచిది కాదు వాటిని ఎత్తి వేస్తామని బీజేపీ పెద్దలు చెబుతున్నారు.అలాగే తాము అధికారంలోకి మరోసారి వస్తే కనుక కీలక అంశాలలో నిర్ణయం తీసుకుంటామని బీజేపీ పెద్దలు చెబుతున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ అయితే కాంగ్రెస్ ని టార్గెట్ చేస్తున్నారు. మత పరమైన రిజర్వేషన్లు ఇవ్వడం కోసం మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ చూస్తోంది అన్నారు.దాని ఫలితాలూ పర్యవసానాలు ఏవీ చూసుకోకుండా కాంగ్రెస్ వ్యవహరిస్తోందని మండిపడ్డారు. 27 శాతం ఉండే ఓబీసీ రిజర్వేషన్లలో కూడా చీలిక తెచ్చి ముస్లింలకు ఇవ్వాలని చూసిందని అన్నారు. ఉమ్మడి ఏపీలో తెచ్చిన ముస్లిం రిజర్వేషన్లను హైకోర్టు కొట్టేసిందని ఆయన గుర్తు చేశారు. ఆ మీదట సుప్రీం కోర్టులో సైతం పరిష్కారం దొరకలేదని గుర్తు చేశారు.ఈ సందర్భంగా ఆయన మరో మాట అన్నారు. ఒక ముఖ్యమైన వర్గం రిజర్వేషన్ల కోసం పోరాటం చేస్తూంటే మతపరమైన రిజర్వేషన్లు ఎలా ఇస్తారని. ఈ విధంగా గుర్తు చేయడం ద్వారా ఆయన బీసీలూ ఓబీసీల మద్దతు కోసం ప్రయత్నం చేస్తున్నారు అదే విధంగా ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామని ప్రకటించడం ద్వారా హిందూత్వకు మరింత ఊతం ఇవ్వాలని చూస్తున్నారు.కాంగ్రెస్ ని కార్నర్ చేయడానికి కూడా బీజేపీ పెద్దలు మోడీ ప్రయత్నం చేస్తున్నారు. గత కొద్ది రోజులుగా దేశంలో ఇదే అంశం మీద చర్చ సాగుతోంది. ఇది సున్నితమైన అంశం. పైగా దేశ జనాభాలో పెద్ద సంఖ్యలో ఉన్న బీసీలను ఓబీసీలను బీజేపీ ఈ విధంగా ఆకట్టుకునే ప్రయత్నం చేస్తోంది.అదే విధంగా మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ వ్యతిరేకం అని కూడా అంటోంది. ఈ రోజున దేశంలో యాభై శాతం మించి రిజర్వేషన్లు ఉండరాదు అన్నది సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు. అందులో నాలుగు శాతం ముస్లిం సామాజికి ఇస్తున్నారు అని దానిని రద్దు చేస్తామని బీజేపీ అంటోంది. అలా రద్దు చేసిన దానిని బీసీలకు ఇవ్వాలని ఆ పార్టీ చూస్తోంది. ఇక్కడ ఒక్క దెబ్బకు రెండు పిట్టలు అన్నట్లుగా బీసీ మంత్రంతో పాటు హిందూత్వ వ్యూహం అనుసరిస్తోంది.బీజేపీ వరకూ ఇది బాగానే ఉన్నా ఆ పార్టీతో పొత్తు పెట్టుకున్న ఇతర పార్టీలకు చెలగాటంగానే ఉంది అని అంటున్నారు. ఏపీ వరకూ చూస్తే తెలుగుదేశం దీనికి జవాబు చెప్పుకోలేక నలిగిపోతోంది. ముస్లిం రిజర్వేషన్లు రద్దుకు వ్యతిరేకమని గట్టిగా చెప్పలేకపోతోంది. వారి ప్రయోజనాలను కాపాడుతామని అంటున్నా ఎలా కాపాడుతారు అన్న దానికి జవాబు లేదని అంటున్నారు.బీజేపీ జాతీయ పార్టీ ఒకసారి దేశ స్థాయిలో నిర్ణయం తీసుకుంటే అన్ని రాష్ట్రాలకు వరిస్తుంది. రాజ్యాంగం ప్రకారం ఇలా చేస్తున్నామని కూడా చెబుతోంది. అపుడు టీడీపీ చేయాల్సిన పని బీజేపీకి మిగిలిన పార్టీల మాదిరిగా వ్యతిరేకించడమే. కానీ బీజేపీతో పొత్తుల ఉన్న టీడీపీకి అది సాధ్యపడదు. మరో వైపు వైసీపీ ఇదే విషయం మీద టీడీపీని ఎండగడుతోంది. ఏది ఏమైనా బీజేపీకి చెలగాటంగా ఉంది. పొత్తు పార్టీలకు ప్రాణ సంకటం ఈ సున్నితమైన అంశాలు మారాయని అంటున్నారు.

# 3400 కోట్ల ఎన్డీఆర్‌ఎఫ్ సాయం...

న్యూఢిల్లీ: కరువు పీడిత కర్ణాటకకు 3,400 కోట్ల రూపాయలు విడుదల చేశామని కేంద్ర ప్రభుత్వం సోమవారం సుప్రీంకోర్టుకు తెలిపింది. కరువు నిర్వహణ చర్యల కోసం రాష్ట్రానికి జాతీయ విపత్తుల నిధి నుంచి ఆర్థిక సహాయం అందించేలా కేంద్రాన్ని నిర్దేశించాలని కోరుతూ కర్ణాటకల ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ సందీప్ మెహతా ధర్మాసనం మంగళవారం విచారించింది. ఈ సందర్భంగా కొంత మొత్తాన్ని ఇప్పటికే విడుదల చేశారా? అని ధర్మాసనం కేంద్రం తరఫున హాజరైన అటార్నీ జనరల్ ఆర్ వెంటరమణిని ప్రశ్నించగా.. ఆయన.. దాదాపు 3,400 కోట్లు విడుదల చేసినట్టు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం తరఫున సీనియర్ అడ్వొకేట్ కపిల్ సిబల్ వాదనలు వినిపిస్తూ.. 3,400 కోట్లు విడుదల చేశారని, కానీ.. రాష్ట్రం 18వేల కోట్లు విడుదల చేయాలని కోరిందని తెలిపారు. మంత్రుల బృందం జరిపిన పరిశీలన జరిపి, మంత్రివర్గ ఉపసంఘానికి నివేదిక పంపిందని చెప్పారు. ప్రభుత్వ పిటిషన్‌తో జత చేసిన పత్రాలను ప్రస్తావిస్తూ.. కేంద్రం విధానానికి అనుగుణంగానే రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తి ఉన్నదని పేర్కొన్నారు. కరువుతో తీవ్రంగా ప్రభావితమైన కుటుంబాలకు జీవిక అందించేందుకు 12,577 కోట్లు అవసరమని తెలిపారు. కానీ.. ఎన్డీఆర్ఎఫ్ చట్టంలో భాగంగా ఉన్న ఈ అంశాన్ని కనీసం పట్టించుకోలేదని అన్నారు. తాము కేంద్రానికి పంపిన నివేదికను కోర్టు ముందు ఉంచాల్సింది కోరాలని, దాని ఆధారంగా ఏ నిర్ణయం తీసుకున్నా తమకు అభ్యంతరం లేదని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. అయితే.. మంత్రుల బృందం సిఫారసులను మంత్రివర్గం ఉపసంఘం పరిగణనలోకి తీసుకున్నదని అటార్నీ జనరల్ వెంకటరమణి తెలిపారు. మంత్రుల బృందం సిఫారసుల గురించి వాకబు చేసిన ధర్మాసనం.. వాటిని తమ ముందు ఉంచాలని కోరింది. అందుకు అటార్నీ జనరల్ అంగీకరించారు. దీంతో ఈ అంశాన్ని మే 6వ తేదీకి వాయిదా వేసింది.

# సీపీఎంతో పొత్తుకు కాంగ్రెస్ పాకులాట



హైదరాబాద్,రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ పార్టీ కమ్యూనిస్టుల ప్రాపకం కోసం పాకులాడుతున్నది. ఇప్పటికే సీపీఐని తమ దారిలోకి తెచ్చుకున్న కాంగ్రెస్.. లోక్‌సభ ఎన్నికల్లో సీపీఎంతో పొత్తు కుదుర్చుకునేందుకు వెంపర్లాడుతున్నది. అసెంబ్లీ ఎన్నికలప్పుడు అలవిగాని హామీలతో ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌కు ఇప్పుడు రాష్ట్రంలో అడుగడుగునా ఎదురుగాలి వీస్తుండటమే ఇందుకు కారణం.ఇలాంటి పరిస్థితుల్లో ఇతరుల మద్దతు లేకపోతే పలు లోక్‌సభ స్థానాల్లో ఓటమి తప్పదని కాంగ్రెస్ ఆందోళన చెందుతోంది. అందుకే సీపీఎంతో పొత్తు కుదుర్చుకునేందుకు శతవిధాల ప్రయత్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్‌రెడ్డి శనివారం తన నివాసంలో సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రంతోపాటు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, జూలకంటి రంగారెడ్డి, వీరయ్యతో గంటకుపైగా సమావేశమై పొత్తుపై చర్చలు జరిపారు. అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో బేషరతుగా మద్దతిస్తే ఓ ఎమ్మెల్సీ, ఓ జెడ్పీ చైర్మన్‌తోపాటు కాంగ్రెస్ కార్పొరేషన్‌లో రెండు సీపీఎం పదవులను రేవంత్ ఆశచూపారు.

### రేవంత్‌ను లొంగదీయడమే లక్ష్యం

అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ తమను అవమానించారన్న భావన సీపీఎం నేతల్లో బలంగా నాటుకుపోయింది. దీంతో రేవంత్‌పై ప్రతీకారం తీర్చుకునేందుకు వారంతా అదును కోసం వేచి చూస్తున్నారు. వారు కోరుకునే పరిస్థితి ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల రూపంలో వచ్చింది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క పది రోజుల క్రితం సీపీఎం కార్యాలయానికి మద్దతు కోరినా కామ్రేడ్లు ఒప్పుకోలేదు.ఎన్నికల అసెంబ్లీలో రేవంత్ స్వయంగా సీపీఐ కార్యాలయానికి మద్దతు కోరిన వారు గుర్తుచేస్తూ.. రేవంత్ ఇప్పుడు తమ కార్యాలయానికి ఎందుకు రావడం లేదని ప్రశ్నించినట్లు తెలిసింది. రేవంత్ స్వయంగా తమను సంప్రదించి అడిగితే కాంగ్రెస్‌కు మద్దతు తెలుపడంపై ఆలోచిస్తామని భటి విక్రమార్కకు తేల్చిచెప్పినట్లు సమాచారం. దీనితో గత్యంతరం లేకనే రేవంత్ సీపీఎం నేతల బృందాన్ని తన ఇంటికి ఆహ్వానించి చర్చలు జరిపినట్టు వినికిడి.

### భువనగిరిలో పోటీకి సీపీఎం నిర్ణయం

రాష్ట్రవ్యాప్తంగా అన్ని లోక్‌సభ నియోజకవర్గాల్లో మద్దతు %జూ% కోరిన రేవంత్‌కుఎం ఝలక్ ఇచ్చింది. ఇప్పటికే భువనగిరిలో తమ అభ్యర్థిగా మహమ్మద్ జహంగీర్‌ను నిలబెట్టిన సీపీఎం.. అక్కడ పోటీలో కొనసాగాలని నిర్ణయించింది. ఈ ఒక్క స్థానం తప్ప మిగిలిన 16 స్థానాల్లో కాంగ్రెస్‌కు మద్దతిస్తున్నట్టు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రకటించారు. కానీ, రేవంత్‌కు అత్యంత ప్రధానమైన స్థానాల్లో భువనగిరి ఒకటి. అందుకే ఆయన తన సన్నిహితుడైన చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి కాంగ్రెస్ టికెట్ ఇప్పించారు.ఇలాంటి పరిస్థితుల్లో చామల ఓడితే పార్టీలో రేవంత్‌కు ఇబ్బందికర పరిస్థితులు ఎదురవుతాయి. ఈ నేపథ్యంలో చామలను ఏవిధంగా గెలిపించుకునేందుకు రేవంత్ ప్రయత్నిస్తున్నారు. అందుకే ఆయన మద్దతు కోసం సీపీఎంను ప్రాధేయపడినట్టు తెలుస్తున్నది. దీనితోపాటు రేవంత్ ఇటీవల కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఇంటికి వెళ్లడం.. ఆయన సోదరుడు వెంకట్‌రెడ్డి సీఎం పదవికి అర్హుడంటూ మాట్లాడడం కూడా చామలను గెలిపించుకునేందుకేనన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# పాలస్తీనాకు సంఘీభావంగా వెల్లువలా విద్యార్థుల ఉద్యమం

న్యూయార్క్ : పాలస్తీనాకు సంఘీభావంగా అమెరికా యూనివర్సిటీలో గత రెండు వారాలుగా కొనసాగుతున్న విద్యార్థుల ఉద్యమం ఇప్పుడు యూరప్, ఆస్ట్రేలియాలోని యూనివర్శిటీలకు కూడా విస్తరించింది. ఈ ఉద్యమాల వెల్లువను చూసి బెంబేలెత్తుతున్న ఆయాదేశాల్లోని ప్రభుత్వాలు వీటిపై ఉక్కుపాదం మోపుతున్నాయి. గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న ఊచకోతను ఆపాలని, అమెరికన్లు పన్నుల రూపంలో చెల్లించిన డబ్బును దురాక్రమణదారు ఇజ్రాయిల్‌కు ఆయుధాలు, సాయం రూపంలో మళ్లించే విధానానికి స్వస్తి పలకాలని కోరుతూ విద్యార్థులు యూనివర్సిటీ క్యాంపస్‌లలో గుడారాలు వేసుకుని ఆందోళన చేస్తున్నారు. పోలీసు అణచివేత చర్యలను కూడా లెక్క చేయకుండా ప్రపంచవ్యాప్తంగా ఈ ఆందోళనలు విస్తరిస్తున్నాయి.. ఈ దాడులు, యుద్ధం నేపథ్యంలో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యాహుపై దేశీయంగా, అంతర్జాతీయంగా కూడా ఒత్తిడి పెరుగుతోంది. ప్రదర్శనలు జరుపుతున్న విద్యార్థులపై పోలీసులు అణచివేత చర్యలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా అమెరికన్ యూనివర్శిటీల్లో ఈ పరిస్థితి నెలకొంది. న్యూయార్క్ కాలిఫోర్నియా వరకు ఇదే తరహా పరిస్థితులు నెలకొన్నాయి. కొన్ని చోట్ల వర్శిటీలను మూసివేసి, ఆందోళన శిబిరాలను తొలగించారు. అమెరికా కెంపస్‌ల వ్యాప్తంగా గత రెండు వారాల్లో 900మందికి పైగా ఆందోళనకారులను అరెస్టు చేశారు. అమెరికా కెంపస్‌ల్లో ఎక్కడబడితే అక్కడ మూకుమ్మడి అరెస్టుల దృశ్యాలు సోషల్ మీడియాలో దర్శనమిస్తున్నాయి. అమెరికాలో మొత్తంగా 75 చోట్ల కాలేజీ క్యాంపస్‌ల్లో ఆందోళన శిబిరాలు వేసి విద్యార్థులు నిరసనలు తెలియజేస్తున్నారు. వాషింగ్టన్ యూనివర్శిటీ క్యాంపస్‌లో అరెస్టయిన వారిలో తాము వున్నామని గ్రీన్ పార్టీ అధ్యక్షుడు అభ్యర్థి జిల్‌స్టెయిన్ తెలిపారు. వాషింగ్టన్ డిసి, కాలిఫోర్నియా, పిట్స్‌బర్గ్, బోస్టన్, మసాచుసెట్స్‌ల్లో కూడా చాలా మంది అరెస్టయ్యారు. కనెక్టికట్‌లోని యేలె యూనివర్శిటీలో వెయ్యి మందికి పైగా విద్యార్థుల ప్రదర్శన జరిగింది. చికాగో ఏరియాలో కూడా వేలాదిమంది ప్రదర్శనలు ఉన్నాయి.

### లండన్‌లో 2లక్షల మందితో భారీ ప్రదర్శన

లండన్‌లో శనివారం దాదాపు 2లక్షల మందితో పాలస్తీనా అనుకూల ప్రదర్శన బ్రహ్మాండంగా జరిగింది. పార్ల మెంట్ స్క్వేర్ వద్దకు చేరుకున్న ఆందోళనకారులు



తర్వాత వైట్‌హాల్, డౌనింగ్ స్ట్రీట్ మీదుగా సెంట్రల్ లండన్‌లోని హైడ్ పార్క్ వద్దకు చేరుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా విద్యార్థులు చేస్తున్న అమెరికా నిరసనలు, ఆందోళనలతో స్ఫూర్తి పొందిన ఆందోళనకారులు లండన్‌లో ఈ మహా ప్రదర్శన తలపెట్టారు. ఇప్పటికి 12 సార్లు ఇలాంటి మహా ప్రదర్శనలు జరిగాయి.

### పారిస్‌లో..

పారిస్‌లోప్రఖ్యాత సైన్స్ పిఓ యూనివర్శిటీలో సెంట్రల్ కేంపస్ భవనాన్ని దిగ్బంధించారు. తరగతులు ఆన్‌లైన్‌లో పెట్టాలని. కెనడాలోని మెక్‌గిల్ యూనివర్శిటీలో ఆందోళనలు చోటు చేసుకున్నాయి. యూదు విద్యా సంస్థలతో సంబంధాలు తెగతెంపులు చేసుకోవాల్సిందిగా డిమాండ్ చేశారు.

### సిడ్నీలో..

సిడ్నీ యూనివర్శిటీలో చారిత్రక కేంపర్‌డౌన్ క్యాంపస్‌లో విద్యార్థులు కూడా గత వారంలో పాలస్తీనా అనుకూల శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆయుధాల తయారీదారులతో సంబంధాలు తెంచుకోవాలని. ఇటలీ, ఫ్రాన్స్‌ల వరకు ఈ ఆందోళనలు విస్తరించాయి. పాలస్తీనా కోసం సాగించే పోరాటం ఎక్కడైనా ఒక్కటేనని వారు నినదిస్తున్నారు. బైడెన్, ట్రంప్, బుష్, ఒబామా అందరూ కూడా యుద్ధం కొనసాగించాలని కోరుకున్నవారే విమర్శిస్తున్నారు. నిరసన తెలియచేసే హక్కును లాగేసుకుంటున్నారని కొలంబియా విద్యార్థి ఒకరు. పోలీసుల చర్యలతో తాము భయపడేది లేదని వారు స్పష్టం చేశారు. చాలా చోట్ల ఫ్యాకల్టీ కూడా విద్యార్థులతో చేతులు కలుపుతోంది.

# స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

న్యూఢిల్లీ,దేశంలో బంగారం, వెండి ధరలు స్వల్పంగా తగ్గుముఖం పడుతున్నాయి. ఏప్రిల్ నెలలో పరుగులు పెట్టిన పసిడి ధర.. నెల చివరిలో కాస్త స్వల్పంగా తగ్గుతూ వస్తోంది. ఏప్రిల్ 30వ తేదీన పది గ్రాముల బంగారం ధరపై స్వల్పంగా తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధరపై రూ.72,590 ఉంది. ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు ఇలా ఉన్నాయి. చెన్నైలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.67,390 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.73,520 ఉంది. ఇక దేశ ఆర్థిక రాజధాని ముంబైలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. దేశ రాజధాని ఢిల్లీలో 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ.66,690 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,740 ఉంది. ఇక హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. విజయవాడలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 66,540 ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.72,590 ఉంది. ఇక దేశంలో కిలో వెండి ధర రూ.83,900 ఉంది.ఇండియన్ బులియన్ జువెలర్స్ అసోసియేషన్ విడుదల చేసిన ధరలు వివిధ స్వచ్ఛతలతో కూడిన బంగారం ప్రామాణిక ధర గురించి సమాచారాన్ని అందజేస్తాయి. ఈ ధరలన్నీ పన్ను, మేకింగ్ ఛార్జీలకు ముందు ఉంటాయి. కానీ వాటి ధరలలో జీఎస్టీ ఉండదు.



ఆభరణాలను కొనుగోలు చేసేటప్పుడు, పన్నులు కూడా ఉన్నందున బంగారం లేదా వెండి ధరలు ఎక్కువగా ఉంటాయని గుర్తించుకోవాలి. మీరు బంగారాన్ని కొనుగోలు చేయాలనుకుంటే బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ హాల్‌మార్క్‌తో ఎల్లప్పుడూ ధృవీకరించబడిన బంగారాన్ని కొనుగోలు చేయాలి. కొత్త నిబంధన ప్రకారం, ఆధార్ కార్డుపై 12 అంకెల కోడ్ ఉన్నట్లే,బంగారంపై కూడా 6 అంకెల హాల్‌మార్క్ కోడ్ ఉంటుంది. దీన్ని హాల్‌మార్క్ యూనిక్ ఐడెంటిఫికేషన్ నంబర్ అంటారు.

# బీజేపీ–జేడీఎస్ కూటమికి ఎదురు దెబ్బ?



బెంగళూరు : మాజీ ప్రధాని హెచ్‌డీ దేవెగౌడ మనుమడు, హసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటున్న నేపథ్యంలో సార్వత్రిక ఎన్నికల వేళ కర్నాటకలో బీజేపీ–జనతాదళ్ (ఎస్) కూటమి ఇబ్బందికరమైన పరిస్థితుల్లో పడింది. రేవణ్ణపై వచ్చిన ఆరోపణలపై విచారణ జరిపేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికే సిట్‌ను ఏర్పాటు చేసింది. లోక్‌సభ ఎన్నికల్లో ఉనికిని చాటుకోవడానికి జేడీఎస్ తంటాలు పడుతోంది. ఈ సమయంలో రేవణ్ణ వివాదంలో చిక్కుకోవడం ఆ పార్టీని కలవరపెడుతోంది. రేవణ్ణ లైంగిక వేధింపులకు సంబంధించిన వీడియోలు ఇప్పటికే హసన్‌లో వందలాదిగా దర్శనమిస్తున్నాయి. ఈ ఉదంతం పార్టీతో పాటు కూటమి ప్రతిష్టను కూడా దెబ్బతీస్తుందని పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. ఇది కూటమికి అవమానకరమేనని రాజకీయ విశ్లేషకుడు సందీప్ శాస్త్రి వ్యాఖ్యానించారు.కర్నాటకలో ఇప్పటికే తొలి విడత పోలింగ్ ముగిసింది. రెండో విడతలో ఉత్తర కర్నాటక ప్రాంతంలో పోలింగ్ జరగాల్సి ఉంది. అక్కడ జేడీ (ఎస్)కు పెద్దగా బలం లేదు. అయినప్పటికీ సిట్ విచారణలో రేవణ్ణ దోషిగా తేలితే ఆ ప్రభావం కూటమిపై పడే అవకాశం ఉంది. అది మార్ఫింగ్ చేసిన వీడియోయేనని బీజేపీ కొట్టిపారేస్తోంది. రేవణ్ణ వీడియో క్లిప్పులు హసన్‌లో ప్రచారంలో ఉన్నాయని, ఆయన మహిళలను లైంగికంగా వేధించినట్లు అందులో స్పష్టంగా కన్పిస్తోందని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య చెప్పారు. ఇదిలావుండగా వీడియో క్లిప్పింగ్ వెలుగులోకి రాగానే ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీకి పరారయ్యారని వార్తలు వస్తున్నాయి. హసన్‌లో ఈ నెల 26నే పోలింగ్ జరిగింది. దానికి రెండు రోజుల ముందే వీడియో క్లిప్పింగులు ప్రచారంలోకి వచ్చాయి. లైంగిక వేధింపుల ఉదంతాన్ని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నాగలక్ష్మి చౌదరి సుమోటోగా స్వీకరించారు. రేవణ్ణ అనేక మంది మహిళలను లైంగికంగా వేధించారని ఆరోపణలు రావడంతో దీనిపై విచారణ బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆమె రాష్ట్ర ప్రభుత్వాన్ని, డీజీపీని కోరారు. ఈ వ్యవహారంలో పారదర్శక విచారణకు సహకరిస్తామని జేడీ (ఎస్) నేత, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, ప్రజ్వల్ రేవణ్ణ మేనమామ కుమారస్వామి తెలిపారు. కాగా ఈ వివాదంతో తనకేమీ సంబంధం లేనట్లుగా బీజేపీ వ్యవహరిస్తోంది. అయినప్పటికీ ఆ పార్టీలో కలవరపాటు కన్పిస్తూనే ఉంది. రెండో దశ పోలింగ్‌లో ఈ ఉదంతం ప్రభావం చూపుతుందేమోనన్న ఆందోళన బీజేపీలో వ్యక్తమవుతున్నా పైకి మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తోంది.

### వెయ్యికి పైగా దేవెగౌడ మనవడి రాసలీలల వీడియోలు

న్యూఢిల్లీ :మాజీ ప్రధాని దేవెగౌడ మనువడి రాసలీలు దేశ వ్యాప్తంగా పెను దుమారాన్ని రేపుతున్నాయి. మాజీ సీఎం కుమార స్వామి సోదరుడి కుమారుడు ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించిన పోలీసుల విచారణలో వెయ్యికిపైగా అమ్మాయిలతో శృంగారంలో పాల్గొన్న వీడియోలు బయటపడ్డాయి. యువతులను లొంగదీసుకుని లైంగిక కోరికలు తీర్చుకోవడమే టార్గెట్‌గా ఎంతో మంది మహిళల జీవితాలను నాశనం చేశాడని బాధితులు ఆరోపిస్తున్నారు. వారి ఆరోపణలకు బలం చేకూరుస్తూ వీడియోలు బయటపడటం జేడీఎస్‌లో కలకలం రేపుతోంది.మాజీ మంత్రి హెచ్‌డి రేవణ్ణ, ఎంపీ ప్రజ్వల్‌పై లైంగిక దౌర్జన్యం కేసు నమోదు చేసిన బాధిత మహిళ (47) వారికి బంధువే కావడం సంచలనం సష్టిస్తోంది. ప్రజ్వల్ తల్లి భవానీకి బాధితురాలు స్వయానా మేనత్త కుమార్తె కావడం గమనార్హం. రేవణ్ణ మంత్రిగా ఉన్నప్పుడు ఆమెకు పాల కేంద్రంలో, వసతి గృహంలో పని కల్పించాడు. ఆ తరువాత 2015లో ఆమెను వారి ఇంట్లో పనికి చేర్పించారు. రేవణ్ణ నివాసంలో ఆరుగురు మహిళలు, యువతులు పని చేసేవారు. ఇంట్లో చేరిన కొన్నాళ్లకే తనపై లైంగిక దాడికి పాల్పడ్డాడని బాధితురాలు వాపోయింది. స్టోర్ రూంకి పిలిపించుకుని అసభ్యంగా ప్రవర్తించేవాడని.. స్నానం చేయించాలని చెప్పి బాత్‌రూంకి తీసుకెళ్లి లైంగికంగా వేధించేవాడని ఆమె ఆరోపించింది. తననే కాకుండా తన కుమార్తెనూ ప్రజ్వల్ వదల్లేదని.. అతనికి భయపడి ఫోన్ నంబర్ బ్లాక్ చేసిందని వివరించింది. కొన్నాళ్లకు తాను పని మానేసి బయటకి వచ్చేశానని.. వీడియోలు బయటకు రావడంతో తప్పనిసరి పరిస్థితుల్లో మాట్లాడుతున్నానని బాధితురాలు వాపోయింది.

### వీడియోలు తీసి బెదిరింపులు..

ప్రజ్వల్ వీడియోలు తీసి వాటి ఆధారంగా అమ్మాయిలను లోబరుచుకునేవాడని కొందరు ఆరోపిస్తున్నారు. అలా ఏకంగా మూడు వేలకుపైగా వీడియోలు తీశాడని.. వెయ్యి మందికిపైగా మహిళలపై అత్యాచారానికి పాల్పడినట్టు పోలీసులు అనుమానిస్తున్నారు.

### సిట్ ఏర్పాటు

జేటడీఎస్ ఎంపీ రాసలీల ఆరోపణలపై కర్ణాటక ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. ఏడీజీపీ బికె సింగ్ నేతత్వంలో ప్రత్యేక దర్యాప్తు బందాన్ని (సిట్) ఏర్పాటు చేశామని రాష్ట్ర హౌం మంత్రి పరమేశ్వర్ ప్రకటించారు. కాగా.. అశ్లీల వీడియోల అంశం హల్‌చల్ చేస్తున్న సమయంలోనే ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ జర్మనీలోని ఫ్లాంక్‌ఫర్ట్‌కు వెళ్లిపోవడం మరిన్ని అనుమానాలకు దారితీస్తోంది. అయితే సిట్ దర్యాప్తులో భాగంగా ఆయన్ని వెనక్కి తీసుకువచ్చి విచారిస్తామని పరమేశ్వర్ తెలిపారు.మరోవైపు.. ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణకు సంబంధించి పలు వీడియోలు ప్రస్తుతం రాష్ట్రమంతటా వైరల్‌గా మారాయి. ప్రజ్వల్ రేవణ్ణ పలువురు మహిళలతో అశ్లీలంగా ఉన్న వీడియోలు వెలుగులోకి వచ్చాయి. దీంతో బాధిత మహిళలు న్యాయం చేయాలని టివి చానళ్లు, మహిళా కమిషన్‌ను ఆశ్రయిస్తున్నారు. ప్రజ్వల్ అశ్లీల వీడియోలపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ డాక్టర్ నాగలక్ష్మి చౌదరి సీఎంకు లేఖ రాశారు. ఈ విషయమై ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ బెంగళూరులో మాట్లాడుతూ.. ప్రజ్వల్ దేశం విడిచి పారిపోవడం సిగ్గుచేటన్నారు. కాగా.. తన ప్రతిష్టను దెబ్బతీసేందుకు కావాలని మార్ఫింగ్ వీడియోలను ప్రచారం చేశారని ప్రజ్వల్ రేవణ్ణ ఆరోపించారు.

# కోవిడ్ వ్యాక్సిన్‌పై మరో దుమారం




న్యూఢిల్లీ,కొవిడ్–19 వ్యాక్సిన్‌పై మరోసారి వివాదం ముసురుకుంది. ఇన్నాళు దీనిపై రకరకాల వాదనలు వినిపిస్తున్నప్పటికి అధికారికంగా ఎవరూ సైడ్‌ఎఫెక్ట్స్‌ను ఎత్తి చూపలేదు. ఈ కొవిడ వ్యాక్సిన్‌తో దుష్ప్రభావాలు ఉన్నాయని తొలిసారిగా ఆస్ట్రాజెనెకా ఫార్మాస్యూటికల్ దిగ్గజం నోరు విప్పింది. యునైటెడ్ కింగ్‌డమ్ హైకోర్టు సమర్పించిన డాక్యుమెంట్స్‌లో కీలక అంశాలను వెల్లడించింది ఆస్ట్రాజెనెకా సంస్థ. చాలా అరుదైన సందర్భాల్లో వచ్చే టీటీఎస్‌కి కొవిడ్ –19 వ్యాక్సిన్ కారణం కావచ్చుని పేర్కొంది. టీటీఎస్ అంటే థ్రోంబోసిస్ విత్ థ్రోంబోసైటోపెనియా సిండ్రోమ్. ఈ వ్యాధి కారణంగా రక్తం గడ్డకట్టడం జరుగుతుందని అదే టైంలో రక్తంలోని ప్లేట్‌లెట్ కౌంట్‌ను కూడా తగ్గిస్తుందని తెలిపిందని టెలిగ్రాఫ్ పేర్కొంది. కోవిషీల్డ్‌తోపాటు వాక్స్‌జ్రియా వ్యాక్సిన్‌ను ఆస్ట్రాజెనెకా, ఆక్స్‌ఫర్డ్ యూనివర్శిటీ కలిసి రూపొందించాయి. ఈ వ్యాక్సిన్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనేక ఆరోపణలు వచ్చాయి. దీని వల్ల రోగులు వేరే వ్యాధుల బారిన పడుతున్నారని చాలా మంది వైద్యులు మొత్తుకున్నారు. కానీ ఆస్ట్రాజెనెకా మాత్రం వాటిని ఖండిస్తూ వచ్చింది. కోర్టుల్లో కూడా చాలా కేసులు ఈ వ్యాక్సిన్‌పై వేశారు. ఇన్నాళ్లకు వాటన్నింటికీ పుల్‌స్టాప్ పెడుతూ తాము తయారు చేసిన వ్యాక్సిన్ వల్ల సైడ్‌ఎఫెక్ట్ ఉన్నట్టు కోర్టుకు తెలిపిందీ ఆస్ట్రాజెనెకా. ఈ వ్యాక్సిన్ వల్ల చాలా మంది తీవ్రమైన అస్వస్థతకు గురవుతున్నారని వేర్వేరు వ్యాధులతో ఇబ్బంది పడుతున్నారని కేసులు రిజిస్టర్ అయ్యాయి. కొందరు కోర్టులను కూడా ఆశ్రయించారు. ఈ కంపెనీకి వ్యతిరేకంగా మొదటి కేసును జామీ స్కాట్ అనే వ్యక్తి దాఖలు చేశాడు. 44 ఏళ్ల స్కాట్ వ్యాక్సిన్ తీసుకున్న పది రోజులకే అస్వస్థతకు గురయ్యారు. అప్పుడే అతన్ని ఆసుపత్రిలో చేర్పిస్తే వ్యాక్సిన్ వల్ల వచ్చే ఇమ్యూన్ థ్రోంబోసైటోపెనియాగా వైద్యులు అనుమానించారు. స్కాట్ తాత్కాలికంగా కోలుకున్నా పూర్తిగా ఆరోగ్యవంతుడు కాలేకపోయాడు. ఆయన మెదడు దెబ్బతింది. ఆ వ్యక్తి బతకడం కష్టమని పదే పదే వైద్యులు కుటుంబాని చెపుతూ వచ్చారు. దీనంతటికీ వ్యాక్సినే కారణమని గ్రహించిన స్కాట్ ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించారు. ఆయనతోపాటు సుమారు 51 కేసులు నమోదు అయ్యాయి. వీళ్లంతా వంద మిలియన్ డాలర్ల నష్టపరిహారం సంస్థ నుంచి కోరుతున్నారు.ఇన్నాళ్లూ ఈ ఆరోపణలు ఖండిస్తూ వచ్చింది ఆస్ట్రాజెనెకా. టీటీఎస్ కు కారణం వ్యాక్సిన్ అనే వాదనతో తాము ఏకీభవించబోమంటూ వాదిస్తూ వచ్చారు. ఇన్నాళ్లు తప్పు అన్నది ఇప్పుడు ఒప్పుకుందా సంస్థ. ఫిబ్రవరిలో కోర్టుకు సమర్పించిన అఫిడవిట్‌లో సంస్థ ఇలా చెప్పుకొచ్చింది. ' ఏజెడ్ టీకా వల్ల చాలా అరుదైన సందర్భాల్లో టీటీఎస్‌కి కారమమవుతుందని గ్రహించాం. దీనికి కారణాలు మాత్రం తెలియడం లేదు. బాధితుల తరఫున వాదించిన లాయర్లు... వ్యాక్సిన్ లోపభూయిష్టంగా ఉందని వాదించారు. ప్రజల్లో ఉన్న అపోహలు తొలగించడంలో కూడా సంస్థ ప్రయత్నించలేదని మార్కెట్‌లోకి వదిలారంటూ వాదించారు. దీన్ని ఆస్ట్రాజెనెకా సంస్థ లాయర్లు ఖండించారు. ఈ కరోనా వ్యాక్సిన్‌పై తొలి కేసు వేసిన జామిస్కాట్ భార్య ది టెలిగ్రాఫ్ పత్రికతో మాట్లాడుతూ జామి పరిస్థితికి ఆస్ట్రాజెనెకా , ఆ సంస్థ తయారు చేసిన వ్యాక్సిన్ మాత్రమే కారమణని వాపోయారు. ఈ లోపాన్ని ప్రపంచమంతా గుర్తించిందని తెలిపారు. ఇప్పుడు వాళ్లు అంగీకరించడానికి మూడేళ్ల సమయం పట్టిందని నిజంగా ఇదో పెద్ద పురోగతిగా అభిప్రాయపడ్డారు.

### కూటమిలో కుంపట్లు మొదలు

మచిలీపట్నం,చంద్రబాబు, పవన్ చెప్పే మాటలు అమలయ్యేవి కావని బీజేపీకి అర్థమైపోయిందని మాజీ మంత్రి పేర్ని నాని అన్నారు. మంగళవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 'అరచేతిలో వైకుంఠం చూపించే మాటలని కూటమిలోని ఒక సభ్యుడు దూరం జరిగాడు. కూటమి మేనిఫెస్టోలో కనిపించింది మూడు కాదు.. రెండు ఫొటోలే. కూటమి సర్కస్ మొదలైంది' అంటూ ఎద్దేవా చేశారు. 'చంద్రబాబు మేనిఫెస్టోతో సంబంధం లేదని బీజేపీ చెప్పేసింది. 2014 మేనిఫెస్టోలో ఇచ్చిన హామీల్లో ఎన్ని నెరవేర్చారు. రైతు రుణమాఫీ చేస్తామన్నారు చేశారా?. ఇన్ని హామీలిచ్చాం.. ఇన్ని నెరవేర్చామని చెప్పే ధైర్యం కూడా లేదు. ఇద్దరు మోసగాళ్లకు పాత మేనిఫెస్టో చూపించే సత్తాలేదు. రాష్ట్రాన్ని ఉద్ధరించడానికి కాదు.. అధికారం కోసమే ముగ్గురూ కలిశారు. రాష్ట్రాన్ని బాగు చేయడానికి మేనిఫెస్టోలో ఏం పెట్టారు?' అని పేర్ని నాని ప్రశ్నించారు. '2019లో నువ్వు దొంగ అంటే నువ్వు దొంగ అని తిట్టుకున్నారు.. ఇప్పుడెందుకు కలిశారు. కళకళలాడుతుండే డ్వాక్రా గ్రూపులు చంద్రబాబు మూలంగా నాశనమయ్యాయి. ఇప్పుడు మళ్లీ దొంగ హామీలతో చంద్రబాబు జనం ముందుకొస్తున్నారు. మేనిఫెస్టోలోని 99 శాతం హామీలను సీఎం జగన్ నెరవేర్చారు' అని పేర్ని నాని పేర్కొన్నారు.

# ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్..

కొత్తగూడెం: ఛత్తీస్‌గఢ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. నారాయణ్‌పూర్, కాంకేర్ జిల్లాల సరిహద్దుల్లో మంగళవారం ఉదయం భద్రతా దళాల కాల్పుల్లో 10 మంది మావోయిస్టులు మరణించారు. వీరిలో ముగ్గురు మహిళలు ఉన్నారని పోలీసులు. గత 15 రోజుల వ్యవధిలో మావోయిస్టులకు ఇది రెండో ఎదురుదెబ్బ. తాజా ఎన్‌కౌంటర్‌కు సంబంధించి అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. రెండు జిల్లాల సరిహద్దులోని అబూజ్‌మడ్‌లోని టేక్‌మేటా–కాకుర్ అడవుల్లో మావోయిస్టులు ఉన్నట్టు సమాచారం. దీంతో నారాయణ్‌పూర్ ఎస్పీ ప్రభాత్ కుమార్, స్పెషల్ జిల్లా రిజర్వు గార్డు(డీఆర్‌జీ) టాస్క్ ఫోర్స్(ఎస్‌టీఎఫ్) ఆపరేషన్ సంయుక్తంగా సెర్చ్ చేపట్టారు.ఈ పెద్దసంఖ్యలో మావోయిస్టులు తారసపడి జవాన్లపై కాల్పులు జరిపారు. అప్రమత్తమైన జవాన్ల ఎదురు కాల్పులు. దీంతో ఇరువర్గాల మధ్య గంటకు పైగానే భీకర పోరు జరిగినట్లు తెలుస్తున్నది.



Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com